WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 2, 2024 | సంపుటి - 20 | సంచిక 202 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar

## కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ నాలుగో తేదీకి



న్యూఢిల్లీ, నినాదం న్యూస్: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడిరది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది.

02



## రాయల్టీ వసూళ్లపై అంతా గప్‌చుప్

- క్రషర్ మిషన్ల జోలికి వెళ్లని మైనింగ్ అధికారులు ?
- మొక్కుబడిగా టిప్పర్ల యాజమానులపై జరిమానాలు ?
- భూత్పూర్‌లో జోరుగా మైనింగ్ జీరో దందా ?

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):

నిత్యం వందలాది టిప్పర్లతో ఎలాంటి రాయల్టీ చెల్లించకుండా పట్టణాలకు కంకరను తరలిస్తూ కోట్లాది రూపాయాలను క్రషర్ యాజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. కాని ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని విమర్శలు వస్తున్నాయి.రాయల్టీని మొక్కుబడిగా చెల్లించడంలో మైనింగ్ అధికారుల పరోక్ష పాత్ర ఉందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తరువాయి 2లో..

## పార్లమెంటు ఓట్లకోసమే రైతు జపం

- పెద్దపల్లి జిల్లాలో ఒక్క ఎకరానికైనా కాళేశ్వరం నీళ్లు ఇచ్చారా?
- మీ పాలనలో జరిగిన తప్పులు మాపై రుద్దుతారా?
- బీఆర్ఎస్ నేతలపై ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధ్వజం



పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్01 (నినాదం న్యూస్):

పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు రైతుల జపం చేస్తున్నారని, మొసలి కన్నీరుతో ఓట్లు దండుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తో కలిసి శ్రీధర్ బాబు మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలు రైతులను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులను మాపై రుద్దడమేమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగి పోవడంతో ఎన్డీఎస్ఏ నిపుణుల సూచన మేరకు నీటిని దిగువకు వదిలేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. జిల్లాలో డి-83, డి-86 కాలువల కింద తరువాయి 2లో..

## కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

### లిక్కర్ కేసులో తీహార్ జైలుకు తరలింపు



న్యూఢిల్లీ, నినాదం న్యూస్: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజీవ్రాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

### పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు

- అప్పులకుప్పగా మార్చి అభివృద్ధి అంటే నమ్మాలా
- యాదాద్రి పవర్ ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

"పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలేపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు."



న్యూఢిల్లీ: ఏప్రిల్1(నినాదం న్యూస్):

ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్దాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో తరువాయి 2లో..

## కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో కడియంకు గట్టి బుద్ది చెప్పాలి
- ఎన్నో విధాలుగా ఆదుకున్న పార్టీకి ద్రోహం చేసి వెళ్లాడు
- దొంగ అన్న రేవంత్‌తోనే కండువా కప్పించుకోవడం సిగ్గుచేటు
- వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో హరీష్ రావు విమర్శలు



02

వరంగల్, నినాదం న్యూస్: స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

## మోడీ ఫొటో పెట్టుకుంటే గెలవలేరు

### అందుకే రామజపం చేస్తున్న బిజెపి

### కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు



02

సిద్దిపేట, నినాదం న్యూస్:

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాముడు అందరివాడన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనపు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి



- దేశం ఎంతగా పురోగమించిందో గమనించండి
- మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
- దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి
- ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్1 (నినాదం న్యూస్):

గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండిరగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. మహిళలకు 33 శాతం కోటా ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తరువాయి 2లో..

## కెసిఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

- ఇన్నాళ్లూ విమర్శలు చేస్తూ కాలయాపన చేశారు
- ముందే మేల్కొనివుంటే పంటలు కాపాడుకునే వారు
- నల్లగొండలో కెసిఆర్ పర్యటనల తరవాత ప్రజల్లో పునరాలోచన
- రేవంత్‌కు నల్లగొండ, ఖమ్మం నేతలతోనే ముప్పు
- పార్లమెంటరీ స్థాయి సమీక్షలో కెటిఆర్ విమర్శలు

కాళేశ్వరంపై అవాకులు చవాకులు పేలిన వారే..కెసిఆర్ రైతల బాట పట్టడంతో నీళ్లు విడుదల చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించిన కాళేశ్వరమే నీళ్లు అందిస్తున్నదని అర్థం అయ్యిందన్నారు. ఈ పని ముందే చేసివుంటే రైతుల పంటలు కాపాడుకునే వారిమని అన్నారు.



నల్లగొండ,ఏప్రిల్1(నినాదం న్యూస్):

కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీ లు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తరువాయి 4లో..



## బిజెపి మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

### అందుకే కాంగ్రెస్‌లో చేరామన్న కడియం

హనుమకొండ: భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు.

02



నినాదం



## కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ నాలుగో తేదీకి వాయిదా

మొదటిపేజీ తరువాయి

గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిళ్ళై స్టేట్మెంట్ లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్ లు ఒకెర కంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితురాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. కవితకు వ్యతిరేకంగా బుచ్చిబాబు స్టేట్మెంట్ ఫస్ట్ లో ఉన్నా.. ఆ తర్వాత ఇతర వాగ్మూలాలు భిన్నంగా ఉన్నాయన్నారు సింఘ్వీ.

## కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

మొదటిపేజీ తరువాయి

అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

## మోడీ ఫొటో పెట్టుకుంటే గెలవలేరు

మొదటిపేజీ తరువాయి

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. కాంగ్రెస్ (అనీనిణస।బబ) కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ

### విచారణలో ఆలస్యంపై సిబిఐని ప్రశ్నించిన సుప్రీం

### నాలుగు వారాలకు కేసు వాయిదా

**న్యూఢిల్లీ:** జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనికి గల కారణాలు చెబుతూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని.. విచారణ వేగంగా పూర్తిచేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఆదేశించింది. డిశ్చార్జ్ పిటిషన్ల కారణంగా జాప్యమవుతోందని సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయ నేత, సీఎం అనే కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. బెయిల్ రద్దు, కేసు విచారణ తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లను కలిపే విచారణ చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది. ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో ఆయన బెయిల్‌ను రద్దు చేయాలన్న ఎంపీ రఘురామ కృష్ణరాజు వేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జగన్ కేసుల విచారణలో జాప్యంపై కారణాలు తెలపాలని సీబీఐని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రఘురామ పిటిషన్ల పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ నిర్వహించింది. జగన్ కేసుల విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కూడా రఘురామ మరో పిటిషన్ దాఖలు చేశారు. రెండు పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. రెండు పిటిషన్లపై రిప్లైకి సీఎం జగన్ మరింత సమయం కోరారు. తదుపరి విచారణ ఆగస్ట్ 5 కి వాయిదా వేసింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఆదేశించింది. బెయిల్ రద్దు, హైదరాబాద్ నుంచి ట్రయల్ మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లను కలిపే విచారణ చేపడుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఆగస్టు 5 నుంచి ప్రారంభం అయ్యే వారానికి వాయిదా వేసింది.

## బిజెపి మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

తన కుమార్తె కావ్యతో కలిసి హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీలో చేరినట్లు కడియం తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మరోసారి మోసం చేసేందుకే భారాస అధినేత కేసీఆర్ వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు. ఆ పార్టీ నేతలు ధర్నా చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

# కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు



మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండిరగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

## పార్లమెంటు ఓట్లకోసమే రైతు జపం

మొదటిపేజీ తరువాయి



చివరి ఆయకట్టుకు నిరందించేలా అన్ని ప్రయత్నాలు చేశామన్నారు. వరి పంటలు కాపాడేందుకు ఇప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. కాళేశ్వరం ద్వారా నీరివ్వనప్పుడు ఎస్సారెస్పీ నుంచి పంటలకు నీరు ఎందుకు రావడం లేదని ప్రశ్నించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. పైకృతి వైపరీత్యం వల్ల ఏర్పడిన సమస్యను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మాని శాశ్వత పరిష్కారం కోసం సలహాలు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం పత్తిపాక రిజర్వాయర్ ను యుద్ధ ప్రాతిపదికన ఐదేళ్లలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామన్నారు. ఆగస్టు నుంచి వర్షాలు లేకపోవడంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వానకాలం పంటను గింజ కట్ చేయకుండా ప్రభుత్వం కొనుగోలు చేశామన్నారు.అదే బీఆర్ఎస్ హయాంలో ' క్వింటాలుకు 2 నుండి 10 కిలోలు మిలర్ల కట్ చేస్తే అధికార పార్టీ నేతలెవరు అప్పుడు నోరు మెదపలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో కూడా గింజ తరుగు లేకుండా కొనుగోలు చేస్తుందన్నారు.

### మిషన్ భగీరథ పేరుతో నీటి పథకాలను మూలన పడేశారు

బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో గ్రామాల్లోని నీటి పథకాలను పనిచేయకుండా చేసిందని విమర్శించారు. మిషన్ భగీరథ ద్వారా నీరందకుంటే ప్రత్యామ్నాయం లేకుండా చేశారని ధ్వజమెత్తారు. 40 –50 ఏళ్లుగా మీరు అందించిన పథకాలు లేకుండా చేశారని అన్నారు. ఎండాకాలం మొదలై భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అత్యవసరం ఉన్నచోట పాత నీటి పథకాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామన్నారు.

### టికెట్ల కేటాయింపులో అన్ని వర్గాలకు న్యాయం

పార్లమెంటు ఎన్నికల టికెట్ల కేటాయింపులో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పార్టీ పెద్దలు అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నారని శ్రీధర్ బాబు చెప్పారు. టికెట్ రాలేదని బాధపడే వారికి న్యాయం చేసే అంశాన్ని కూడా పార్టీ పరిశీలిస్తుందన్నారు ఫోన్ టాపింగ్ అంశంపై స్పందిస్తూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులన్నీ ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయన్నారు. దీనిపై ప్రజలకు సమాధానం చెప్పే పరిస్థితి లేక వరంగల్ లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయనని కడియం కావ్య ప్రకటించించి పార్టీ నుంచి బయటకు వచ్చారని తెలిపారు రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఎక్కడా లేవన్నారు. కరెంట్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చి మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామన్నారు. అందిస్తున్నాయన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, కరెంట్ కట్ చేయకుండా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏదైనా సమస్య ఉంటే మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో వినతులు సమర్పించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పక్షాలు అడగకుండానే చెప్పినవన్నీ చేస్తున్నామన్నారు.ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామన్నారు. ప్రజా సామ్యంలో నాలుగో పిల్లర్ గా ఉన్న విలేకరులకు స్థలం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అంశంపై ఎన్నికల తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశంలో అన్నయ్య గౌడ్, సారయ్య గౌడ్, ప్రకాష్ రావు, కోట శ్రీనివాస్ గౌడ్, గాజుల రాయమల్లు, తాడూరి శ్రీమాన్, దొడ్డపల్లి జగదీష్, చిలుక సతీష్, నూగిల్ల మల్లయ్య, శశి భూషణ్ కాచే, మనోహర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి

మొదటిపేజీ తరువాయి

అనేక అంశాలపై మాట్లాడారు. వారు పేదలకు బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్థక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ హకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్లు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడిరచారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్జక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

మొదటిపేజీ తరువాయి

కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు. పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైరాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు. రాష్ట్రంలోని బీజేపీ నేతలకు హరీశ్‌రావు చురకలంటించారు.

# రాయల్టీ వసూళ్లపై అంత గప్‌చుప్

సాధారణంగా క్రషర్ మిషన్ల నుండి కంకరను తరలించే సమయంలోనే రాయల్టీ, జీఎస్టీతో కూడిన కంప్యూటర్ బిల్లులను టిప్పరు యాజమానులకు లేదా కంకర తరలించే వాహనదారులకు ఇవ్వాల్సి ఉంటుంది.దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ నేరుగా ప్రభుత్వ ఖాజానాలో జమ అవుతుంది. అలా కాకుండా భూత్పూర్ మండల పరిధిలోని క్రషర్ మిషన్ల యాజమాన్యం మొక్కుబడిగా డెలివరి చాలన్లు(డీసీలు) ఇస్తూ మమ అనిపిస్తున్నారు.రాయల్టీ చెల్లింపు సరిగ్గా జరగడం లేదని మైనింగ్ అధికారుకు ఆన్‌లైన్ రూపంలో తెలిసినా,క్షేత్రస్థాయి తనిఖీల సమయంలో తెలిసినా క్రషర్ మిషన్ల యాజమాన్యంపై చర్యలు తీసుకునే సహసం చేయ్యలేకపోతున్నారు. అంతేకాకుండా తనిఖీల పేరుతో రోడ్ల వెంబడి కంకర లోడ్‌తో వచ్చే టిప్పర్లను తనిఖీ చేస్తూ రాయల్టీ చెల్లించలేదని జరిమానాలు విధిస్తున్నారు. కాగా బతుకుదెరువు కోసం టిప్పర్ల ద్వారా కంకర తరలిస్తున్న వాహనదారులపై జరిమానా విధించడంపై వాహనదారులు బెంబెలెత్తుతున్నారు.

**రాయల్టీని ఎగ్గొటడమే క్రషర్ల పని ?**

సాధారణంగా క్రషర్ల నుండి కంకర వంటి వాటిని తరలించేటప్పుడు క్రషర్ల యాజమాన్యం కంప్యూటర్‌తో కూడిన రాయల్టీ,జీఎస్టీ వంటి టాక్స్‌లతో కూడిన బిల్లులను తరలించే వాహనాదారులకు ఇవాల్సి ఉంటుంది. కాని భూత్పూర్ మండల పరిధిలోని క్రషర్ మిషన్ల వద్ద అలాంటి పరిస్థితి కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోజుకూ ఒక్కో క్రషర్ వద్ద రూ.10లక్షల నుంచి రూ.20లక్షల వరకు విలువ చేసే కంకర వంటి మెటిరియల్‌ను తరలిస్తుంటారని తెలిసింది. కాగా రాయల్టీని మాత్రం వేల రూపాయాల్లో చెల్లిస్తూ ప్రభుత్వనికి ఎగనామం పెట్టడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయాల దంద చేసే క్రషర్ మిషన్ల వ్యాపారులు రాయల్టీని ఎగ్గొటడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపణలు లేకపోలేదు.సదరు మైనింగ్ శాఖ అధికారులు కూడా క్రషర్‌మిషన్ల యాజమానులకు వంత పాడుతున్నరనే విమర్శలు ప్రజల నుంచి వెలువెత్తుతున్నాయి. గత 5ఏళ్లలో మండల పరిధిలోని క్రషర్ మిషన్ల యాజమానులు కోట్లలో రాయల్టీని ఎగ్గొట్టరనే విమర్శలు ఎదుర్కోంటున్నారు.ఇప్పటికైనా రాయల్టీ వసుళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**కంప్యూటర్ బిల్లుల జారీకి చర్యలు ఏవి ?**

రాయల్టీతో కూడిన కంప్యూటర్ బిల్లులు జారీ చేసేందుకు కావాల్సిన పూర్తి స్థాయి ఏర్పాట్లు క్రషర్ మిషన్ల వద్ద లేవని తెలుస్తోంది. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయించడంలో మైనింగ్ శాఖ అధికారులు విఫలం అయ్యారనే చెప్పవచ్చును. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడంతోపాటు 100శాతం రాయల్టీ చెల్లింపులు జరిగేలా మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**బెంబెలెత్తుతున్న టిప్పర్ ఓనర్లు**

ఇదిలా ఉండగా క్రషర్ మిషన్ల యాజమానులు రాయల్టీ ,జీఎస్టీతో కూడిన కంప్యూటర్ బిల్లులు ఇవాల్సి ఉండగా కేవలం డెలివరి చాలన్లు(డీసీ)లపై మాత్రమే కంకరను తరలిస్తున్నట్లు తెలుస్తోంది.దీంతో డీసీల ద్వారా కంకరను తరలిస్తున్న సమయంలో మైనింగ్ అధికారులు తనిఖీలకు పాల్పడితే రాయల్టీతో కూడిన బిల్లులు లేకపోవడంతో వారిపై జరిమానాలు విధిస్తున్నట్లు టిప్పర్ యాజమానులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. క్రషర్ యాజమానులు చేసిన తప్పులకు తాము ఎలా భాద్యులం కాగలమని టిప్పర్ యాజమానులు బెంబెలెత్తుతున్నారు. తాము కంకరను తరలించడం ద్వారా జీవనోపాధి లభిస్తోందని, అధికారులు తనిఖీల పేరుతో జరిమానాలు విధించడంతో జరిమానాలు కట్టలేక అప్పులపాలు కావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రాయల్టీ బిల్లులు ఉంటేనే తరలించాలి**

మైనింగ్‌శాఖ ఏడీ సంజయ్‌కుమార్

టిప్పర్లు,ట్రాక్టర్ల ద్వారా కంకరను తరలించే సమయంలో రాయల్టీతో కూడిన కంప్యూటర్ బిల్లులు ఉండాలి. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.క్రషర్ మిషన్లపై కూడా విచారణ చేస్తున్నాం.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

## అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాం కర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని,

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సరఫరా, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌళిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు పునఃప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని,

ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సి. ఇ.ఓ. వినోద్, ఎస్.ఇ.పి.ఆర్. చంద్రమౌళిశ్వరరావు, మిషనభగీరధ ఎస్ఇ సాధాశివ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, జిల్లా పౌర సర్పరాల అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్స్ శ్రీలత, జిల్లా సహకార శాఖ అధికారి మురళీదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, తదితర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## వంగర వైద్యాధికారి డాక్టర్ రుబీనా




**భీమదేవరపల్లి ఏప్రిల్1 (నినాదం న్యూస్)** ఎండల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండడంతో ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంగర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రుబీనా తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వేసవిలో ఎండలు అధికంగా ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఎండలో బయటికి వెళ్ళకూడదని తెలుపుతూ ఒకవేళ బయటికి వెళ్తే గొడుగు, టోపీ, రూమలు లాంటివి ధరించాలని అన్నారు. ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే శరీరంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగడం, తీవ్రతలనొప్పి, నాలుక ఎండిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి, ఒక్కోసారి పాక్షిక, పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్తారని తెలిపారు అలాంటప్పుడు వెంటనే 108 కి ఫోన్ చేసి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి ఏఎన్ఎం ఆశ కార్యకర్త వద్ద ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని వినియోగించుకోవాలని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు ఎండల దృష్ట్యా బయటికి రాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్ కే ఎల్ ఎన్ స్వామి, విమల, స్వరూప, స్వరూప రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తాం



**మహేశ్వరం, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్)** హైదరాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తామని పార్లమెంట్ సభ్యురాలు బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవి లత అన్నారు. సోమవారం ఎన్నికలలో భాగంగా నియోజకవర్గం కూర్మగూడ డివిజన్ లో పర్యటించారు. ముఖ్యమైన నాయకులు కార్యకర్తలను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారత ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా ఎస్సీ మోర్చా యాకుత్‌పురా మోహన్ కృష్ణ, రాష్ట్ర బీజేపీ కన్వీనర్ ఇంద్రసేన్ రెడ్డి, కూర్మగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వెంకట్ ,ధీరజ్ లాల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డి ప్రదీప్, యుగేందర్, ప్రేమ్ కుమార్, గౌతం, అజయ్, నాగరాజు,హరీష్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ హై స్కూల్ ఫేర్వెల్



**అల్వాల్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్)** నారాయణ హై స్కూల్ ఓల్డ్ ఆల్వాల్ వారి ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలు రకాల క్విజ్ పోటీలు ఆటల పాటలతో అలరించారు. కొత్త సంవత్సరం నకు స్వాగతం పలుకుతూ పాత అకాడమిక్ ఇయర్ కు వీడ్కోలు జరుపుతూ ఆనందోత్సవాలు మధ్యన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ప్రిన్సిపల్ ఉమా, శైలజ, రామకృష్ణ, పద్మ, స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

## గ్రేటర్ వరంగల్ కరీమాబాద్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరిపల్ల రవి పిలుపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** ఇటీవల జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలందరూ సమిష్టిగా కలిసి కృషి చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు.హనుమకొండ లోని భీమారం కెఎల్ఎన్ గార్డెన్ లో జరుగు బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం 40 వ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్ ఆధ్వర్యంలో ఉర్సు నుండి బయలుదేరిన ర్యాలీని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించారు. డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకులు, కార్యకర్తలు, ఎటువంటి ప్రలోభాగాలకు లొంగకుండా, క్రమశిక్షణ కలిగిన సైనికులు వలే పనిచేయాలని ఆయన కోరారు.విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన వారిలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, బూత్ కన్వీనర్లు అంకం దేవానంద్, మరుపల్ల గౌతమ్, ఎండి వహీదా, అంకం దేవానంద్, వంగరి సురేష్, సాదుల రంజిత్, పోలెపాక రాజన్ బాబు, గజ్జి సాంబయ్య, పోలపాక మల్లేశం, కుండె క్రాంతి, తవుటమ్ నర్సింహ, మంద నవీన్, వేల్పుగొండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడుతూ.. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. సోమవారం ఉదయం 350మంది, మధ్యాహ్నం 350మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ లోని విడియో కాన్ఫరెన్స్ హల్ లో అదనపు కలెక్టర్, రమేష్ లతో కలిసి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల సూచించే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి శ్రీరామ్ , %ణ=ణూ% శ్రీనివాస్ రావు, %ణూ% యాదయ్య, డీఈఓ రాధా కిషన్ సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT, ATL.BNAGAR

O.S.NO.196 OF 2024

Between:

1. GOLI LAKSHMAMMA, W/o. Late G.Ranga Reddy, Aged about 74 years, Occ: Housewife

2. G.JOGI REDDY, S/o late G.Ranga Reddy Aged about 53 years, Occ: Agriculture Both are R/o. Seri Appareddypally Village, Charakonda Mandal, Nagarkurnool District.

3. G. SRINIVAS REDDY, S/o. late G.Ranga Reddy Aged about 49 years, Occ: Business R/o. Plot No.16, Pindi Narayana Reddy Colony, Bairamalguda, Saroornagar Mandal, Ranga Reddy District.

4. G. KARUNAKAR REDDY, S/o late G. Ranga Reddy Aged about 44 years, Occ: Business R/o. Plot No.22, 23, asthinapuram East, Saroornagar Mandal, Ranga Reddy District.

5. G. SANJEEVA REDDY, S/o.late G. Ranga Reddy Aged about 43 years, Occ: Private Employee R/o. Seri Appareddypally Village, Charakonda Mandal, Nagarkurnool District.

... PLAINITFFS

**And**

1. Godala Sai Kiran Reddy, S/o. G. Muralidhar Reddy R/o H.No. 7-3-21/1, Sagar Ring Road, Bairamalguda L.B.Nagar, Ranga Reddy District- 500074

2. The Thahasildar, Saroornagar Mandal, Ranga Reddy District

3. All other Concerned

... DEFENDANTS

D-3 All other Concerned

The Plaintiffs had filed the above suit for Declaration to declare themas the Legal Heirsofdeceased Goli Ranga Reddy who died on 06-12-2019 against the Defendantswhichincludes you in respect of Plot No.33 East Part, admeasuring 100 and Plot No. 33/1East Part, admeasuring 100 sq yards, total Land Adm. 200 Sq. Yards , in Sy.No. 59, inWard No.8, Block No. 7, D.R.D.L. Colony, Situated at Karmanghat Village, Saroornagar Rev. Mandal, Rangareddy District, under L.B Nagar Municipality and boundedbyNorth : 30' Wide Road, South : Plot No.34, East : Plot No.32 and West : Plot No.33West Part and 33/1 West Part. The Hon'ble Court was pleased to order for publicationofthis notice for your appearance in the above suit and the matter is posted to 15.04.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personallyor through your authorized counsel or otherwise the matter will be adjudicated in due processof Law.

Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**
**R.KUMAR GOUD**
Advocate
2-6-358, Jaipuri Colony
Nagole, Hyderabad-68
Cell No.9848367780

## పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో

# ఉచిత యోగ తరగతులు



**హైదరాబాద్, (నినాదం న్యూస్):**బాబా రామ్‌దేవ్ మరియు డాక్టర్ సాధ్వి దేవప్రియ ఆశీస్సులతో మహిళా పతంజలి యోగ సమితి, తెలంగాణ రాష్ట్రం మహిళా దినోత్సవాన్ని 2024 మార్చి 31వ తేదీన క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రెండు వందల



మందికి పైగా మహిళలు మరియు బాలికలు పాల్గొని నూట ఎనిమిది సూర్య నమస్కారాలు చేశారు. మహిళా పతంజలి యోగ సమితి తెలంగాణ రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉంది. ఆయా జిల్లాల్లోని స్థానిక యోగా కేంద్రాలలో మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ఉచిత యోగ తరగతులు నిర్వహిస్తున్నారు. యోగ మన జీవనశైలి కాబట్టి, మహిళా దినోత్సవ వేడుకలు రోగరహిత, ఫిట్, స్మార్ట్ జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పేలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమా అగర్వాల్, సి. వసంత లక్ష్మి ఎఎసి, సిసిఎల్ఎ తెలంగాణ మరియు బిజెపి హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు సాధనా ఠాకూర్, ప్రవీణ్ అగర్వాల్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు మంజుశ్రీతో పాటు జిల్లా అధ్యక్షులు రోజాశ్రీ, నీలమ్, కె. యమున, జ్యోతిర్మయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

# సాగునీరు లేక ఎండుతున్న పంటలు

## ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకుల వినతి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** సాగు నీరు లేక వరి చేలు బీటలు వారిన పరిస్థితి భీమదేవరపల్లి మండలంలో నెలకొంది. నీరందక వందల ఎకరాల్లో వరి పంట ఎండిపోతున్నాయి. మండలంలోని ముల్కనూర్, భీమదేవరపల్లి, గొల్లపల్లి, ముస్తఫా పూర్, కొత్తకొండ, మల్లారం, గట్ల నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో వరి చేలు నీరందక రంగుమారాయి. భూగర్భ జలాలు ఎండిపోవడంతో బోర్లలో, బావుల్లో నీరు లేక రైతన్న సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నాడు. మండలంలోని చేతి కందిన వరి పొలాల్లో నీరు లేక పొలాలు ఎండిపోతుంటే రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. దీంతో చేసేదేమీ లేక రైతన్నలు పంట పొలాల్లో పశువులను మేపుతున్నారు. రైతన్నలను ఆదుకోవాలని భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. మండలంలోని రైతన్నలు పంటలు ఎండిపోయి తీవ్ర దుఃఖంలో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించి అన్నదాతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, శ్రీ రామోజీ శ్రీనివాస్, దొంగల వేణు, అంబీర్ కవిత, మెట్టు అశోక్, పిల్లి రవీందర్, బైరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఫోన్ ట్యాపింగ్‌లు.. డబ్బుల పంపిణీ ప్రకంపనలు!

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ లాగితే అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఇందులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీ జరిగినట్లు తాజాగా గుర్తించారు.ఎన్నికల్లో గెలవడానికి, విపక్షాలను నిలవురించడానికి ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో గమనించవచ్చు. నిజంగా ఇంత దారుణం జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. ఎన్నికల్లో గెలవడం కోసం పోలీసులను ఉపయోగించుకుని బయటపడుతన్నామన్న ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన సాక్‌తో కెసిఆర్ మైండ్ బ్లాక్ అయ్యింది. ఎపిలోనూ ఇంతకాలం ఇదే తరహాలో వ్యవహారం నడిచిందని తెలుస్తోంది. అక్కడా ప్రభుత్వం మారితేనే అసలురంగు బయటపడుతుంది. గతంలో వైఎస్ హయాంలో 108 వాహనాల్లో డబ్బుల సరఫరా జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో పోలీసుల సమక్షంలోనే ఇలా డబ్బుల చేరవేత జరిగిందన్న ఆరోపణలు రావడం దుర్మార్గమైన కిరాతక చర్యగా చూడాలి. ప్రజలకోసం అని బయలుదేరి రైతులను పరామర్శించేందుకు వెళ్లిన కెసిఆర్ హుంకరింపులు చూస్తే సాధారణ తెలంగాణ వాసులు గుండెలు మండుతున్నాయి. ఆయనలో ఉన్న అసహనం బయట పడుతుంది. ఇన్ని అవకతవకలు బయటపడుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడకుండా, ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేయడం..దొంగేదొంగ అన్నట్లుగా ఉంది. ఇంతకాలం కెటిఆర్, హరీష్ రావు, కవితలు మాత్రమే ఇలా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా తన అక్కసును వెళ్లగక్కుతున్నారని అర్థం అయ్యింది. అధికారం పోవడంతో కెసిఆర్ రంకెలు వేస్తున్నారు. కెసిఆర్ హయాంలో సిట్ అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయట పడుతుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. కొంతమంది అధికారులు ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు తాము పోలీస్ అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా డబ్బులను కూడా పంచారన్న విషయం చూస్తుంటే ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విచారణ సమయంలో ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారుల్లో అత్యధికులు కెసిఆర్ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా కులగజ్జితో ఎంతకు తెగించారన్న విషయం మరింత ఆగ్రహం కలిగిస్తోంది. అంటే కులరక్కసి ఎంతగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో తెలంగాణను గుప్పిట పెట్టుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారన్నది ప్రజలకు తెలిసి వస్తోంది. ఇప్పుడు పలువురుని ప్రశ్నిస్తే మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయిని చెబుతున్నారు. ఏకంగా ఓ బిల్డర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనను బెదరించి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించాడు. ఇప్పుడా విషయంలోనూ విచారణ సాగుతోంది. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక ...స్వేచ్ఛ వచ్చింది.. ఫోన్లు మాట్లాడే స్వేచ్ఛను పొందామని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పడం చూస్తే వీటి ఆగడాలు ఎంతగా మితిమీరి పోయాయో గమనించవచ్చు. ఎపిలోనూ ఇలాంటి తతంగమే జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. టిడిపి ఈ విషయంలో ఆరోపణలు చేస్తూనే ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ అన్నది ఒకే తరహాలో సాగిందని అర్థం చేసుకోవచ్చు. ఇరువురు ప్రభుత్వాధినేతలు కూడ బలుక్కుని చేశారని అనిపిస్తోంది. ఇకపోతే తమ ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి, దీంతో తమ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారని పిసిసి చీఫ్‌గ ఆఉన్న సమయంలో రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పేరు చెప్పి గట్టి హెచ్చరికుల చేశారు. ఈ క్రమంలో ఆనాటి ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారిగా భావిస్తున్న టి.ప్రభాకర్‌రావు పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు.. దర్యాప్తులో ప్రభాకర్‌రావు చెప్పినట్లు చేశాం అంటూ వాంగ్మూలం ఇవ్వడంతో అన్ని వేళ్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ వైపే చూపుతున్నాయి. దాంతో ప్రభాకర్‌రావు అమెరికా నుంచి తిరుగు ప్రయాణ మయ్యారనే సంకేతాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం చెప్పింది మేం చేశాం ప్రభాకర్ రావు ఇప్పటికే ఓ పోలీస్ అధికారితో వ్యాఖ్యానించారనే విషయం తెలిసిందే..!మొత్తంగా టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు దర్యాప్తులో చెబుతున్న విషయాలు విస్తు గొలిపేవిగా ఉన్నాయి. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా వారు ఏం చేశారో కూడా విచారణ సందర్భంగా నిందితులైన అధికారులు చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీలు నగదు తరలించకుండా కట్టడి చేయడంతోపాటు అధికార పార్టీకి చెందిన నగదును పోలీసు వాహనాల్లో తరలించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొందరు అధికారులు తమ పరిమితిని అతిక్రమించి వ్యవహరిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేపు ఆంధప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ చట్టం ప్రయోగించాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించుకొని న్యాయస్థానం అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతిస్తే నిందితులపైన టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు పెడతారు. అప్పుడు విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. వీటన్నిటి పైనా విచారణ చేయించి కఠినంగ ఆశిక్షిస్తే తప్ప అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు చేసిన ఆగడాలకు అడ్డుకట్టవేయలేం. ఇలాంటి నేతలను గుర్తించి ప్రజలు వారిని దూరం పెట్టాలి. ఇలాంటి వారిని ఆదరిస్తే నష్టపోయేది ప్రజలే అని తెలుసుకోవాలి.

# దంచికొడుతున్న ఎండలు
## 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

నల్లగొండ :

రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. సూర్యుడి ప్రతాపంతో ఉదయం నుంచే ఉక్కపోత మొదలవుతున్నది. పొద్దున 9 గంటలకే భానుడు భగభమంటున్నాడు. రాబోయే 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరో రెండు రోజుల్లో ఉష్ణో గ్రతలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు.

# కెసిఆర్ రాజకీయ అసహనానికి పరాకాష్ట

## పార్టీని వీడిన వారిని చిల్లరగాళ్లు అనడం సబబా

## నిజాలు తెలియకుండా కెసిఆర్ విమర్శలు

హైదరాబాద్ : మేడిగడ్డ కుంగుబాటు చిన్న విషయమట..పంటలకు నీళ్లు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యమట..ప్రభుత్వం చేతగాకపోతే దిగిపోవాలట... నీరు అందించడం లేదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత రంకెలు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తన అక్కసును వెళ్లగక్కారు. తాను ఉండివుంటే అని చెప్పకపోయినా..రైతులకు అలాంటి భ్రమలే కల్పించారు. ఇంతకాలం కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ కెటిఆర్, హరీష్ రావులు అంటే..వారి బాటలోనే కెసిఆర్ విమర్శలు చేశారు. ఆయన మాటలు చూస్తుంటే సగటు మనిషికి కూడా ఆగ్రహం తెప్పించేదిగా ఉంది. చేసేదంతా చేసిన కెసిఆర్ ఇప్పుడు నెపాన్ని కాంగ్రెస్ మీదకు నెట్టాలని చూశారు. తన కాలంలో జరిగిన పాపాలకు కనీసంగా స్పందించడం లేదు. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించిన కెసిఆర్ అడ్డగోలుగా గెలిచిన ఎమ్మెల్యేలను తన మందలో తోలుకున్నారు. తెలంగాణ పునరేకీకరణ అంటూ వక్ర భాష్యాలు చెప్పారు. కలసి పనిచేద్దామని అన్నారు. ఆనాడు ఆయన చెపింది వేదం అయినప్పుడు ఇప్పుడది అర్థం మారుతుందా ..అన్నది ఆయనే చెప్పాలి. ఇప్పుడేమో ఒకరిద్దరు చిల్లరగాళ్లు పోయినంత మాత్రాన నష్టం లేదని బీరాలు పలుకుతున్నారు. నిజానికి పార్లమెంట్‌కు పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని దురవస్థ కేసీఆర్‌కు దాపురించింది. నిన్నటి వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం కాంగ్రెస్,బీజేపీలు వెతుక్కొన్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని లాక్కున్నాయి. రాజకీయాల్లో అదీ ఎన్నికల ముందు ఇది సర్వసాధారణం. ఇప్పుడు బీఆర్ఎస్ తరపున టికెట్ పొందినవారు కూడా మాకొద్దీ టిక్కెట్ అటూ పారిపోతున్నారు. అధికారంలో ఉండగాకేసీఆర్ విర్రవీగిన రోజులు అప్పుడే మరచిపోలేం. అందుకే ఆయనకు ఈ తరహా పతనమే తప్పదని కాలం గట్టిగానే చెప్పింది. అధికారంలో ఉన్నప్పుడు బలమైన నాయకులను పక్కన పెట్టిన కారణంగా ఇప్పుడు అధికారం కోల్పోయాక ఒంటరిగా అఘోరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్ల ను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ భజన బృందందగా చేసుకున్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా



లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోతున్నారు. ఉద్యమకారులను అవమానించిన కెసిఆర్ ఇప్పుడు చిల్లరగాళ్లు అని వ్యాఖ్యానించడం ఆయన ఆక్రోశాన్ని వెల్లగక్కించేలా చేసింది. ఆనాడు అవసరార్థం కెసిఆర్ వద్దకు వచ్చిన వారు..ఇప్పుడు తమ అవసరార్థం మళ్లీ పార్టీ మారుతున్నరు. ఆనాడు ఎంత అవకాశవాదం ఉందో..ఇవాళ కూడా అంతే అవకాశవాదం వుంది. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తనను పిచ్చోడ్ని చేశారని కేటీఆర్ వాపోయారు. నిజానికి కెసిఆర్ కుటుంబమంతా కలసి ప్రజలను పిచ్చోళ్లను చేశామని వారికి మాత్రమే తెలిసిన విద్య. రాజకీయాల్లో పర్మినెంట్ విధేయత పార్టీ అన్నది ఏనాడో లేకుండా పోయింది. అధికారంలో ఉన్న పార్టీలోనే ఉండడానికి నేతలు ఇష్టపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బీఆర్ఎస్‌కు చెందిన అనేక మంది పోటీ పడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులలో రంజిత్ రెడ్డి, కడియం కావ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడం బిఆర్ఎస్ పార్టీ దీనావస్తను సూచిస్తోంది. మరికొందరు అదే బాటలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమై పార్టీనే నమ్ముకున్న వారిలో ఎవరికి కూడా టికెట్ ఇవ్వకుండా తొలినాళ్లలో అవమానం చేశారు. అధికారం వచ్చాక అలాంటి వారిని దూరం పెట్టారు. అందుకే దానిఫలితం కేసీఆర్ ఇప్పుడు అనుభవిస్తున్నారు. కేసీఆర్ పట్ల ఇప్పుడు ప్రజల నుంచి కనీసం సానుభూతి రావడం లేదు. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణ సమాజంలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. కవితను అరెస్ట్ చేసినా ప్రజల్లో ఎక్కడా సానుభూతి రాలేదు. ఆ కుటుంబ వ్యవహార శైలే ఇందుకు కారణం అని చెప్పిక తప్పదు.. అధికారంలో ఉన్నప్పుడు నిరంకుశంగా వ్యవహరించిన కారణంగానే కెసిఆర్ ప్రజాదరణ కోల్పోయారు. చేసిన తప్పులను తెలుసుకుని ఇప్పుడున్న ప్రభుత్వానికి తగని మంచి సూచనలు చేస్తూ.. తెలంగాణ అభివృద్ధికి ముందుకు వస్తే కేసీఆర్‌ను మళ్లీ ప్రజలు ఆదరించవచ్చు.రాష్ట్రం విడిపోయిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కెసిఆర్ అహంకారం ఒక్కటే కారణమని గుర్తించకుండా ఇంకా విమర్శలు చేస్తే ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోతోంది.

## గ్రామ కార్యదర్శుల ద్వారా పెన్షన్ల పంపిణీ
### కలెక్టర్లకు సిఎస్ జవహర్ రెడ్డి సూచన

అమరావతి :

పింఛన్ల పంపిణీపై పలు జిల్లాల కలెక్టర్లకు ఏపీ ప్రభుత్వం పలు కీలక సూచనలు చేసింది. సోమవారం నాడు కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్ల పంపిణీపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎస్ తీసుకున్నారు. ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయొచ్చని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేయొచ్చని అన్నారు. వారంలో పింఛన్లు పంపిణీ చేయొచ్చని పలువురు కలెక్టర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి పంపిణీకి ఇబ్బంది లేదని తెలిపారు. నగరాలు, పట్టణాల్లో ఇంటింటి పంపిణీ కొంచెం కష్టతరమని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్దే పంపిణీ చేస్తే సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ రాత్రికి పింఛన్ల పంపిణీపై మార్గదర్శకాలు సిద్ధం చేస్తామని సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న కొండా

రాజన్న సిరిసిల్ల : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కెసిఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

నల్లగొండ,ఏప్రిల్1(నినాదం న్యూస్):

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహంకారానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతలు ఎదురు చూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు. పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నిన్నటి పర్యటన వీడియోలు చూస్తే నల్గొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో తెలియడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల నిజం ముందు వంద రోజుల అబద్దాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోసపోయినోళ్లు బీఆర్ఎస్ ఓటేయాలని.. రుణమాఫీ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కరెంటు, నీళ్లు ఇవ్వక పోయినా, పంటలు ఎండినా కాంగ్రెస్‌కే ఓటు వేస్తే ఐదేళ్లు తప్పించుకుంటారన్నారు. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి మనం తీసుకెళ్లలేకపోయాం. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ తెలిపారు. తుంగతుర్తి, సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన సందర్భంగా జనంలో ఆ ఎమోషన్ చూస్తుంటే.. అసలు నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందనేది అర్థం కాలేదు. ఓటమి గల కారణాలపై ఈ వంద పది రోజుల్లో వేల మందితో కూర్చొని మాట్లాడుకున్నాం. ఏం జరిగిందని విశ్లేషించుకున్నాం. నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ సభలకు హాజరైనప్పుడు.. ఆ జనాన్ని చూసి బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మాం. ర్యాలీలు, సభలకు వచ్చిన జనాలను, వారి ఉత్తేజాన్ని చూసిన తర్వాత నల్లగొండలో 12 లో 8 సీట్లు గెలుస్తామన్న విశ్వాసంతో ఉన్నాం. కానీ ఫలితాలు దానికి భిన్నంగా వచ్చాయన్నారు. మన మిత్రుడు భూక్యా జాన్సన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత దాదాపు 45 నియోజకవర్గాల్లో ఓయూకు చెందిన 20 మంది విద్యార్థులతో సర్వే చేయించారు. ఆ సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. మనం తప్పకుండా పార్టీ కుటుంబ సభ్యులుగా కేసీఆర్ బిడ్డలుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మొన్న జరిగిన పొరపాట్లు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకూడదు. పని చేసుకుంటూ వెళ్లిపోయాం.. కానీ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లలేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పాలనలో ఒక లక్షా 60 వేల 283 మంది పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఈ దేశంలో ఈ పదేండ్లలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. అంటే దేశంలోనే అత్యధికంగా ఉద్యోగాల భర్తీ చేసి కూడా వాళ్ల మనసు గెలుచుకోవడంలో విఫలమయ్యాం. కేసీఆర్ పాలనలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ రెడ్డి ఊదరగొడుతూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. పరీక్ష పెట్టలేదు. ఈ అబద్దాలను ప్రజలకు, యువతకు వివరించాలి. మనం ఉద్యోగాలిచ్చి కూడా చెప్పుకోలేక పోయాం. అయితే లంబాడీ తండాల్లోని కొంతమంది నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు రాలేదు చెప్పారు. పెన్షన్లకు ఆశపడి ఓటు వేయకండి.. తమకు ఉద్యోగాలు వస్తే తామే అంతకు ఎక్కువ ఇస్తామని చెప్పి వృద్ధుల కాళ్లు మొక్కి నిరుద్యోగులు ఓట్లు వేయించారు. మరి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడంలో విఫలమయ్యాం. ఇక గృహలక్ష్మి అనే పథకం ఎన్నికలకు ఏడాది ముందే అమలు చేసి ఉంటే.. ఓట్లు పడేవి అని విద్యార్థులు పేర్కొన్నట్లు సర్వేలో తేలినట్లు కేటీఆర్ చెప్పారు. , రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం జీతం పెంచిన నాయకుడు కేసీఆర్. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు ఇచ్చాం. కానీ ఉద్యోగులకు దూరమయ్యాం. ఒకటో తేదీన జీతం రాలేదని చెప్పి ఓట్లు వేయలేదు. కరోనాతో పాటు ఇతర సమస్యల వల్ల ఆర్థికంగా వెనుకబడ్డామని చెప్పడంలో విఫలమయ్యాం.



రైతులకు కూడా దూరమయ్యాం. అలా ఏదో ఒక కారణంతో ఆయా వర్గాల ఓటర్లకు దూరమయ్యామని కేటీఆర్ తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమి కొట్టాం. ఫ్లోరోసిస్ కాంగ్రెస్ ద్రోహమేనని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. నల్లగొండ జిల్లాకు పదేండ్లలో మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చామని చెప్పడంలో విఫలమయ్యాం. ఫెయిలైంది మన నాయకుడు కాదు.. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. మనమేమో ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. ప్రజలేమో అబద్దాలకు మోసపోయారు. పదేండ్ల నిజం ముందు ఈ వంద రోజుల అబద్ధం ప్రజలకు ఇవాళ కనబడుతుంది. ఏ ఊరికి మన నాయకులు పోయినా ఇట్ల అయితదని అనుకోలేదు. ఇంత మోసం జరుగుతుది అనుకోలేదని. ఇవాళ ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ సార్ మళ్లీ నువ్వ రావాలి. నువ్వున్నప్పుడే మంచిగ బతికినం అని ఓ రైతు కన్నీరు పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైంది.. మనకు అర్థం కావాలి. మనం గట్టిగా పని చేస్తే ఫలితం వస్తుంది. 2018లో జిల్లా మొత్తంలో 12కి 11 గెలిచాం. నల్లగొండ పార్లమెంట్‌లో 6 గెలిచాం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో ఓడిపోయాం. ఇప్పుడు 11 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు ఎంపీ నియోజకవర్గాల్లో ఎందుకు ఓడదో ఆలోచించి పని చేయండి. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలను సునిశితంగా గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి

**శ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ పునఃప్రతిష్ట వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ విజయపురి కాలనీలోని శ్రీ పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ పునఃప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో నిర్వహిస్తున్న మహాగణపతి పూజ, శాంతి హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు.

ఈ కార్యక్ర్మంలో డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య , ప్రెసిడెంట్ ఎండి. రియాజ్, ప్రధాన కార్యదర్శి మల్లం శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు బాలు నేత, శ్రీధర్, సుజాత, మహేష్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, కోశాధికారి శశి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు జల్ద లక్ష్మీ నాద్, భాస్కర్ గౌడ్, మారుతి నగర్ అధ్యక్షులు గణేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మదన్ గౌడ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలి

**ఏఐటియుసి బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్.**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్1(నినాదం న్యూస్):** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల పని వేళలను వెంటనే మార్చాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షులు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. రోజురోజుకీ ఎండ తీవ్రత, ఉష్ణోగ్రత పెరుగుతుందని దీంతో కార్మికులకు వడదెబ్బ తగిలే అవకా శాలు ఉన్నాయని అన్నారు. ఉత్పత్తి కాలం కూడా అయిపోయినం దువల్ల యాజమాన్యం వెంటనే సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలని,మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 :30 వరకు కార్మికులకు ,కాంట్రాక్టు కార్మికులకు,కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు రెస్ట్ ఇవ్వాలని, ఓ.ఆర్.ఎస్, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. బొగ్గు ఉత్పత్తి పై కాకుండా కార్మిక సంక్షేమంపై యాజమాన్యం దృష్టి సారించాలని తెలిపారు.

## జర్నలిస్టులపై బీజేపీ దాడి హేయమైన చర్య

- బిజెపి అరాచపాలనకు నిదర్శనం
- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి హుజురాబాద్ లో ఎస్సీ ల పై దాడి చేయించారని వాటి వివరాలను ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులకు వివరిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు గుండాలుగా ప్రవర్తించి వారిపై భౌతికదాడులకు దిగడం, ఫర్నిచర్‌ను ధ్వంసం చెయ్యడం హేయమైన చర్య అని, బిజెపి అరాచపలనకు ఇది నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గొల్ల జాన్ తెలిపారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారి పై కేస్ నమోదు చేసి రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు. సత్యం, నిజాలు చెప్పే వారంటే బీజేపీ కి భయం అని వాటిని అరికట్టడం కోసం భౌతిక దాడులకు దిగడం వారికి ఏపాటి ఓర్పు,సహనం ఉందో తెలుస్తోందన్నారు. దేశంలో మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే మాత్రం ప్రశ్నించిన వారు ఎవరైన సరే దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం బిజెపి నైజం అని ఎద్దేవా చేశారు. ఇలాంటి పరిస్థితులలో విలేఖరులు కూడా బాధితులే అని దేశంలో విద్వేశం తగ్గి శాంతి, సామరస్యం కాపా డాలంటే బీజేపీ చేస్తున్న అన్యాయాలను మీడియా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారిని ఓడగొట్టాలని కోరారు. జర్నలిస్టుల పై ఎటువంటి దాడిలు జరిగినా కాంగ్రెస్ పార్టీ ఖం డిస్తుందని, బాధితులకు అండగా ఉండి ఆదుకుంటామని ఆయన వివరించారు. జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి యాజమాన్యం ఆధ్వ ర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సు లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. గతంలో ఇచ్చిన దరఖాస్తు గడువును ఈనెల 15 వరకు పొడిగించారన్నారు. సింగరేణి ప్రాంత యువతీ యువకులు ఈ స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ శిబిరానికి అర్హులు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్షిప్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్షిప్ తెలంగాణ స్టేట్ సహకారంతో మొత్తం సుమారు 38 వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. వృత్తి శిక్షణ కోర్సులలో భాగంగా కాస్మటా లజీ, డ్రోన్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్, సెల్ ఫోన్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ అండ్ డిటిపి, ఎల్ఎంవి డ్రైవింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర కోర్సులపై శిక్షణ ఉంటుంది. కాస్మటాలజీ కోర్సు కు పదవ తరగతి లేదా ఎటువంటి విద్యార్హతలు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర కోర్సులకు సంబంధిత విద్యార్హత కలిగి ఉండాలి. ఒక్కొక్క బ్యాచ్‌కు 20మంది ఆసక్తి గల యువతీ యువకులు ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా www.scclmines.com/apprenticeshipలో 15.04.2024లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. బెల్లంపల్లి ఏరియా అభ్యర్థులు గోలేటిలోని ఎంవీటీసీ వృత్తి శిక్షణ కేంద్రంలో సంబంధిత అప్లికేషన్ మరియు సర్టిఫికెట్స్‌తో దరఖాస్తు ఫారంని అందజేయాలని తెలిపారు.

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




- నర్సరీ ఎల్కేజీ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు.
- ఆటపాటలతో అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడం శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ప్రత్యేకత.
- కార్పొరేటర్ రావుల శేషగిరి.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కేంద్రం ఉషోదయ కాలనీలో నెలకొల్పిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు. నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా నర్సరీ ఎల్కేజీ చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం యూకేజీ చిన్నారులకు పాఠశాల ప్రిన్సిపల్ భావన ఇతర అధ్యాపక బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గ్రేట్ దుస్తులతో ఆకర్షణీయంగా తయారుచేసి వారికి కావలసిన గ్రాడ్యు యేషన్ డే అర్హత పత్రాలను కార్పొరేటర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీనిధి గ్లోబల్ స్కూల్లో చిన్నారులకు ప్రాథమిక దశ నుండి ఆటపాటలతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలలో చేరిన చిన్నారులకు ఎటువం టి మానసిక ఒత్తిడి లేకుండా పాఠశాల అంటే పాఠాలు బోధించే ఆలయంగా కాకుండా తల్లి ప్రేమను అందించే ఇల్లు లా భావించే విధంగా చిన్నారులకు అధ్యా పకులు ఆలనగా పాలనతో ప్రోత్సహిం చడం ఈ విద్యాసంస్థల యాజమాన్య ప్రత్యేకత అని కొనియాడారు. సాయిరాం విద్యాసంస్థలు ఢిల్లీ వరల్డ్ స్కూల్ శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో విద్యాసంస్థలు నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులకు కావలసిన ప్రమాణాలతో కూడిన విద్యను అందిం చడంతోపాటు వివిధ రంగాలలో రాణిం చేలా ప్రోత్సహించడం వెంకటేశ్వరరావు ప్రత్యేకత అని కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచన ఆకాంక్ష తెలుసుకొని వారి చిన్నారులను ఆయా రంగాలలో తీర్చిదిద్దే విధంగా ప్రత్యేక ప్రణాళికలతో శిక్షణలతో ముందుకు సాగుతూ ఉండడం ఈ విద్యాసంస్థల ప్రత్యేకత అని ఈ పాఠశాలల్లో విద్యను బోధించే అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

## ఎలక్షన్ కోడ్ పటిష్టంగా అమలు



**అల్వాల్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** ఎలక్షన్ కోడ్ ప్రతిష్టంగా అమలు పరిచే విధంగా అనేక చౌరస్తాలలో చెక్ పోస్టను ఏర్పాటు చేశారు. అల్వాల్ ఈ సేవ వద్ద అల్వాల్ పోలీసులు ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద ఎస్సై అనిల్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాసు, తనిఖీలు చేపట్టారు, పై అధికారుల ఆదేశం సారం తనిఖీలు చేపట్టామని వారు తెలిపారు

# ఘనంగా నార్త్ సిటీ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





- సామాజిక దృక్పథానికి మారుపేరుగా నార్త్ సిటీ హై స్కూల్ యాజమాన్యం
- విద్యార్థులు కలలు కనండి సాకారం చేసుకోండి
- ప్రముఖ మానసిక నిపుణులు సుధీర్ సంద్ర



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్)** సూరారం డివిజన్ వెంకట్‌మ్‌నగర్‌లోని నార్త్ సిటీ హై స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేటి సమాజంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సామాజిక దృక్పథానికి మారుపేరుగా నార్త్ సిటీ హై సల్ యాజమాన్యం నిలవడం పలురీ ప్రశంసలు అందుకుంటున్నారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ మానసిక నిపుణులు సుధీర్ సంద్ర ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రాథమిక దశ నుండి మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో చదువుపై మక్కువ పెంచి పాఠశాల అంటే బడి కాదు అమ్మ ఒడి అనే నానుడిని నిజం చేస్తూ నిర్వహించడం నార్త్ సిటీ హైస్కూల్‌కి దక్కిందని ఆయన వాపోయారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఉన్నతంగా కలలు కంటూ వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరము ఇష్టముతో కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థుల అభిరుచులకు అనుగణంగా వారిని ఆయా రంగాలలో తగిన శిక్షణనిస్తూ తీర్చిదిద్దుతూ ఉన్నతంగా ఎదిగేందుకు పాఠశాల యాజమాన్యం అధపక బృందం అందిస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ధనార్జన లక్ష్యంగా పాఠశాలలు నిర్వహిస్తున్న నేటి సమాజంలో తమ వంతుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మేము సైతం నేనున్నానంటూ సూరారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యా వాలంటీర్ల అవసరమును బట్టి వారిని నియమించి కావలసిన వేతనాలను నార్త్ సిటీ హై స్కూల్ యాజమాన్యం ప్రతి ఏటా చెల్లిస్తూ ఉండడం వారి ఉదారతకు నిదర్శనమని సుదీర్ సంద్ర కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ కోలా వెంకటేష్ ముదిరాజ్, పాఠశాల ఫౌండర్ సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ చేపడుతున్న సామాజిక సేవలను పాఠశాలలో చదువుతున్న తమ విద్యార్థులలో కూడా సామాజిక బాధ్యతను గుర్తించి వారి బాటలో నడవడానికి ముందుకు వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నార్త్ సిటీ హైస్కూల్లో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతోపాటు సామాజిక స్పృహ, తల్లిదండ్రులు, బంధువులపై ఆత్మీయ అభిమానం పెంపొందించుకోవడం వంటి ప్రత్యేక అంశాలను నేర్పడం ఈ పాఠశాల ప్రత్యేకతగా పలువురు విద్యాభిమానులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కోలా రవీందర్ ముదిరాజ్ ప్రిన్సిపల్ కోలా వెంకటేష్ టీఎస్ ఆర్ ఎస్ ఎం ఏ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, వినోద్, దయాకర్, భూపాల్ రెడ్డి, శ్యామ్, ఆయా పాఠశాల కరస్పాండెంట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

## దుర్గామ్మకు దర్శించుకున్న ఎమ్మెల్యే, చైర్మన్, టిపిసిసి



**మహేశ్వరం, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, దశరథ్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, భీక్యానాయక్, బిచ్యా నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు హన్మనాయక్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ జవహర్ లాల్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, గంప వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ నాయక్, మోత్య నాయక్, వెంకటేష్, యాట నరసింహ ముదిరాజ్, వెంకటేశ్వరరావు, సభావట్ రవి నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, హీరా సింగ్, శ్రీను, రాజు, ప్రధాన అర్చకులు, వినోద్ కుమార్, దేనా నాయక్, ఘంష్య నాయక్, సక్రి సోమల నాయక్ యాదగిరి నాయక్, కృష్ణా నాయక్, రాజారాం నాయక్, శ్రీను నాయక్, కేతావత్ రెడ్డి నాయక్, చాత్రు నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్ రామావత్ అమ్మనాయక్ రామావత్ దశరథ్ నాయక్, చౌహాన్ పరివార్ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట దుర్గాభవాని దేవాలయాన్ని సందర్శించారు. సందర్భంగా చౌహాన్ కుటుంబ సభ్యుల, స్నేహితులు పార్టీ శ్రేణులు సభ్యుల మధ్య ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా కసిరెడ్డి నారాయణరెడ్డి, చైర్మన్, పిసిసి సభ్యులు తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో కల్వకుర్తి నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో గెలుపు సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను పిసిసి సభ్యులు ఈ సందర్భంగా కోరారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జవాన్ కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో సత్తా చాటిన లిల్లీపుట్ విద్యార్థులు



**ఆర్మూర్, ఏప్రిల్ 1( నినాదం న్యూస్) :** ఆర్మూర్,లిల్లీపుట్ పాఠశాలలోని విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 క్లాస్ అనిష్ ,5 క్లాసు సాయి ప్రవర్ష, అలీషా ఫాతిమా ,3 క్లాస్ లయ దీనిలో విజేతలుగా నిలిచారని ,వీరికి గాను భారతీయ విద్యా భవన్ లో వారు హైదరాబాదులో ఈ -అభ్యాస్ వీరికి ఇస్రో సైంటిస్టుల ద్వారా బహుమతులు ప్రధానం మరియు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకరెస్పాండెంట్ రామకృష్ణ,మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల విజేతలుగా నిలవడంవారికి సైంటిస్టుల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని తన దృఢ సంకల్పం అని విజేతలుగా నిలిచిన వారిని హైదరాబాదులో జరిగిన ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. వీరిని పాఠశాలలో అభినందించడం జరిగింది..

## బీజేపీ బూత్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి: కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఏప్రిల్ 2 మంగళవారం సాయంత్రం 5 గంటలకు షాపూర్ నగర్ లోని ఎంజె గార్డెన్‌లో నిర్వహిం చడం జరుగుతుందని ఈ సమావేశాన్ని విజయవంతం చేయా లని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో పాటు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బలపరిచిన మల్కాజ్ గిరి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, మళ్ళీ కేంద్రంలో మోడీ సర్కార్ రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మినీ భారత్‌గా పేరుగాంచిన మల్కాజ్‌గిరి స్థానాన్ని గెలిపించుకొని, మోడీకి బహుమతిగా ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో మల్కాజ్ గిరి నియోజకవర్గాన్ని కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకుం టామన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నల్లమూలల నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని శ్రీశైలం గౌడ్ కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో సలీం ఆధ్వర్యంలో దస్తగిరి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఒకరికొకరు పండ్లు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, రెహమాన్, షాకీర్, అకిబ్, సాబేర్, జాంగిర్, హనీఫ్, ఖాదర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో ఉపాధి హామీ పనులు

- ఉపాధి కూలీలకు సేద తీరేందుకు నిలువ నీడ, కానరాని నీరు కరువు
- అరకొర వసతులు ఉపాధికి ఇక్కట్లు



**ఆళ్లపల్లి ఏప్రిల్ 1 నినాదం న్యూస్:** ఎండలు మండుతున్నాయి అయినా ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఉపాధి పనులు చేపట్టే ప్రాంతాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కనిపించడం లేదు నీడనిచ్చే పట్టాలు ప్రాథమిక చికిత్సకు కిట్లు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, కష్టానికి చెల్లించే భత్యం ఇదేమీ లేకపోవడంతో కూలీలు ఆవేదన చెందుతున్నారు. మండలంలో ఉన్న కుటుంబాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లబ్ధి పొందుతున్నాయి. వందల మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారు.

**ఉపాధి హామీ కూలీలకు చెట్లనీడే దిక్కు**

కూలీలు పని ప్రదేశంలో ఎండ నుంచి ఉపశమనం పొందడానికి మంచినీళ్లు వేడి కాకుండా షామియానాలు లేదా పట్టాలు ఏర్పాటు చేయాలి. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం నుంచి నీడ పట్టాలు రావట్లేదు కూలీలు గత్యంతరం లేక కాసేపైన సేద తీరేందుకు సమీప చెట్లను ఆశ్రయిస్తున్నారు. అవి కూడా లేని చోట కండువాలు కప్పుకుంటున్నారు. వృద్ధులు చిన్నపిల్లలు తల్లిదండ్రులు వేడి తట్టుకోలేక అవస్థలు పడుతున్నారు పిల్లల్ని వెంట తీసుకెళ్ళిన వారి పరిస్థితి మరి దయనీయం.

**గాయాలతో పరుగులు**

పని ప్రాంతంలో ఎవరికైనా గాయమైతే ప్రథమ చికిత్స కోసం స్థానిక పీహెచ్సీలకు వెళ్లాల్సి వస్తుంది అవి లేని చోట స్థానిక ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు గతేడాది సుమారు ఇద్దరు ముగ్గురు గాయపడ్డారు వీళ్లకు కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వలేదు 2019 నుంచి ఫస్ట్ ఎయిడ్ కిట్లు సరఫరా ఆగిపోయింది.

**ఉపాధి హామీ కూలీలకు కానరాని నీరు**

ఓ పక్క ప్రభుత్వం ఈజీఎస్ ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో నీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ గారు చెబుతున్న ఈజీఎస్ సిబ్బంది వారి ఆదేశాల సారంగా ప్రతి బుధవారం టిఏ మీటింగ్లో ఉపాధి హామీ కూలీలకు వాటర్ సౌకర్యం కల్పించాలని అంటున్నారు కానీ వారి మాటలు ఉట్టి మూటలుగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈజీఎస్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని వాటర్ కల్పించాలని ఉపాధి కూలీలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



**మునగాల,ఏప్రిల్ (నినాదంన్యూస్):** ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మునగాల మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మునగాల మండల కేంద్రానికి చెందిన రైతు తూముల వీరస్వామి తన పాడి పశువుల కోసం సుమారు50,000 రూపాయల విలువైన పశుగ్రాసాన్ని తన ఇంటి సమీపంలో నిల్వ చేసుకున్నాడు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. దీంతో ఇరుగుపొరుగువారు మంటలు ఆర్పేలోపు, ఫైర్ ఇంజన్ వచ్చేలోపే పశుగ్రాసం కాలి బూడిదైంది. దీంతో తన పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడిందని, తిరిగి పశుగ్రాసం కొనుగోలు చేయాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వీరస్వామి ఆవేదన వ్యక్తం చేశాడు.

## లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్



**ధర్మారం ఏప్రిల్ 1 ( నినాదం న్యూస్):** ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు ధర్మపురిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఆయనకు గజమాల, శాలువలతో సన్మానించిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి దేవి జనార్ధన్ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దేవి జనార్ధన్ కాడే సూర్యనారాయణ తాళ్లపల్లి లింగయ్య గౌడ్ చింతల జగన్ మోహన్ రెడ్డి, దేవి లావణ్య, కొత్త నరసింహులు, చిరంజీవి, వివిధ మండల అనుభంద సంఘాల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజలు

- మంచినీటి ఎద్దడిలో బండారుగూడెం గ్రామం
- మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా సోలార్ వాటర్ మోటర్
- చేతి పంపుపైనే ఆధారపడిన 50 కుటుంబాలు
- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం

**ఆళ్లపల్లి ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలో గల బండారుగూడెం గ్రామంలో మూడు సంవత్సరాల నుండి ఒకే బోరు పై ఆధారపడుతూ నీటి కొరతతో ప్రజలు అల్లాడుతున్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బండారు గూడెంలో సోలార్ మోటార్ ద్వారా లభించే నీటిని వాడుకునే గ్రామస్తులకు సోలార్ మోటార్ నిరుపయోగంగా దర్శనమిస్తూ పైపు లీకేజీలతో అస్తవ్యవస్థంగా మారి మూడు సంవత్సరాలు కావస్తోంది. దీనికి సంబంధించి స్థానిక గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు.



## మణుగూరులో బీజేపీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





**మణుగూరు ఏప్రిల్ 1( నినాదం న్యూస్) :** మణుగూరు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ఆర్ ఎస్ఎస్ సిబ్బంది టోపీలు కర్రలు ధరించి ఆర్ఎస్ఎస్ సిద్ధాంత పరంగా ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ పాల్గొని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు స్వాగతం పలికారు. సీతారాం నాయక్ మాట్లాడుతూ బీజేపీకి పార్టీకి పుట్టుకకు బీజం ఆర్ఎస్ఎస్ అని ఆర్ఎస్ఎస్ లో పుట్టి పెరిగినవారు నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉంటారని అని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు నియమ నిబంధనలు మనిషి నడవడిక ప్రవర్తన నియమావళి తెలియజేస్తుందని అని అన్నారు. మనిషి పుట్టుకకు నడవడికకు సిద్ధాంతపరంగా మార్గం చూపేదే ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ లో పెరిగిన ప్రతీ కార్యకర్త దేశభక్తి సేవా భావం కలిగి ఉంటారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 20 రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అధిక సంఖ్యలో ప్రజలు పాటిస్తున్నారని అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ప్రజలు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకి ఆలోచించి బిజెపి పార్టీ అభ్యర్థిగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. బావ ప్రకటన స్వేచ్ఛ వాతావరణము నిబంధన నిబద్ధత మారుపేరుగాఉన్న బిజెపి అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ఎస్ ఎస్ ఒక మతము మతోన్మాదం విభేదాలు ఉండవని సర్వ మతాలు ఏకతాటిపై నడి పించే బాధ్యత కూడా ఆర్ఎస్ఎస్ తీసు కుంటుందని ఆయన అన్నారు. మనిషి స్వేచ్ఛగా బ్రతకాలి అన్న రాజ్యాంగ బద్ధంగా నడవాలన్న న్యాయం చట్టం ధర్మం లాంటివి ప్రతిపాదించేదే ఆర్ఎస్ఎస్ అని బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ స్పష్టం చేశారు. బాబు పార్లమెంట్ ఎన్నికల్లో అవినీతి పార్టీలను పక్కకు పెట్టి బిజెపి పార్టీని ఆదరించాలని తద్వారా దేశంలో గాంధీ మార్గం ద్వారా శాంతి మార్గము రామరాజ్య పాలనను దేశంలో తీసుకొచ్చేం దుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బాధ్యత తీసుకుంటుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ అంటే మనిషి ప్రవర్తన నడవడిక నియమావళి మంచి మార్గము శాంతి మార్గము సూచించేదే ఆర్ఎస్ఎస్ ఆర్ఎస్ఎస్ మీద దుష్ప్రచారం చేసే పార్టీలను రాబోయే ఎన్నికల్లో తిప్పికొట్టాలని సీతారాం నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కార్యకర్తలు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు సీత కష్టాలు

- అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు
- ఈసీ పర్మిషన్ లేదంటే నిలుపుదల చేసిన ఎన్జీటీ





**మణుగూరు ఏప్రిల్ 1 ( నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు సీతమ్మ కష్టాలు ఆవరించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారి పెల్లి వద్ద నున్న గోదావరి నదిపై గత ప్రభుత్వం నిర్మించి తలపెట్టిన సీతమ్మసాగర్ బహుళ ఆర్థిక ప్రాజెక్టుకు ఆదిలోనే కష్టాలు వచ్చాయి. గత ప్రభుత్వము ముందు చూపు లేకుండా ఏకపక్ష నిర్ణయాలతో సీతమ్మ ప్రాజెక్టును నిర్మించి తలపెట్టింది దీంతో ప్రాజెక్టు పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏకపక్ష నిర్ణయాలకు లోబడి ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎల్అండ్టి సంస్థకు నిర్మాణం పనులను రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు చెప్పింది. చేపడుతుండగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జి టీవీ చెన్నై వారు బ్రేకులు వేయడంతో పనులు నిలిచిపోయాయి. 2022 ఫిబ్రవరి 24న అప్పుడు చీఫ్ ఇంజనీర్ ప్లాన్ ప్రకారం 6.5 లక్షలు ఎకరాల సాగునీరు, 320 మెగావట్ల జల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా బహుళార్థక సాధన ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టింది. అయితే ప్రాజెక్టుకి ఎటువంటి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్( ఈసీ) లేకుండానే పనులు చేపడుతున్నారని ఇద్దరు వ్యక్తులు ఎన్జీటీవీ దక్షిణాది గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నైకు ఫిర్యాదులు చేశారు. ప్రియాదిని స్వీకరించిన గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని సీతమ్మ సాగర ప్రాజెక్టు పనులు వెంటనే నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది దీంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. కాగా 2006 నోటిఫికేషన్ ప్రకారం నిబంధన ఉల్లంఘన జరుగుతుందని వారు గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశారు. అయితే 2022 ఫిబ్రవరి 14న చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్టు ప్రతిపాదించిన తెలంగాణ ప్రభుత్వం రికార్డులను గ్రీన్ ట్రిబ్యునల్కు సమర్పించారు. కానీ ఇక్కడ పబ్లిక్ హీరింగ్ నిర్వహించకుండా పర్యావరణ అనుమతులు తీసుకోకుండా పనులు సాగించవద్దని ఎన్జీటీవీ పేర్కొంది. ఇందులో ఫారెస్ట్ భూములు ఉన్నట్లు రైతుల విలువైన భూములు ఉన్నట్లు అలాగే ప్రాజెక్టుకు సంబంధించిన 2రాష్ట్రాల్లో అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించాలని ఎన్జీటీవీ తెలిపింది.

**సీతమ్మ ప్రాజెక్టులో నీటి నిల్వలు**

దుమ్ముగూడెం మండలంలో 150 సంవత్సరాల క్రితం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం సర్ ఆర్థికటం ఆధ్వర్యంలో నీటి అవసరాల కోసం ఆనకట్టను నిర్మించారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం సీతమ్మ సాగర్ ద్వారా భవిష్యత్తు అవసరాల కోసం ఆనకట్టపురి తెలంగాణ ప్రభుత్వం 200 మీటర్లు దిగువన బ్యారే%ఎ%జ్ నిర్మించడం ద్వారా నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు రన్ ఆఫ్ రివర్ జల విద్యుత్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని 6300 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టింది.

**ప్రాజెక్టు అంచనా వ్యయం**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు దుమ్ముగూడెం గోదావరి మధ్య నిర్మించే బహులార్థక ప్రాజెక్టు అంచనా విలువ 3.481.90 కోట్లతో నిర్మించే తలపెట్టింది. దీని ద్వారా 320 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. అలాగే ప్రాజెక్టు ఎత్తు 6300 మీటర్లు ఎత్తుతో నిర్మించాలని ప్రతిపాదన. దీంతో దుమ్ముగూడెం చర్ల భద్రాచలం మండలాల్లో 63 గ్రామాల్లో ముంపు ప్రాంతాలుగా గుర్తించినట్లు సమాచారం. దీనికి 3121.14 ఎకరాల భూమి అవసరము ఇప్పుడు వరకు 2640.39 ఎకరాల భూమిని సేకరించగా అందులో 2485.18 ఎకరాల భూమిని నీటిపారుదల శాఖకు సంప్రదించినట్లు సమాచారం.

## ప్రాణం కాపాడిన పోలీసులు

- హర్షం వ్యక్తం చేసిన పోలీసు ఉన్నత అధికారులు



**మణుగూరు ఏప్రిల్ 1 ( నినాదం న్యూస్) :** ఆత్మహత్య చేసుకునేందుకు ఉరేసుకుని బలవంతంగా ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించిన యువకుడిని రక్షించి ప్రాణాలు కాపాడిన పోలీసులు సంఘటన సోమవారం మధ్యాహ్నం మణుగూరు మండలం బాంబే కాలనీలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి బాంబే కాలనీ చంద్రబాబు నగర్ కు చెందిన గుగులోతు రవి(30) అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకునే ముందు నేను చనిపోతున్నానని స్థానిక మణుగూరు పోలీసులు 100 కి ఫోన్ కాల్ చేశాడు. విధుల్లో ఉన్న బ్లూ కార్ట్స్ పోలీసులు క్షణాల్లో బాంబే కాలనీ చంద్రబాబు నగర్ ఉన్న గూగుల్ రవి ఇంటికి వెళ్లి ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఉరేసుకొని అపస్మార్క్ స్థితిలో ఉన్న రవిని రక్షించి ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు ప్రాణాలు కాపాడిన పోలీసులు కానిస్టేబుల్ కృష్ణ హెూంగార్డు వీరన్నలు ఇద్దరు ఉండటం స్థానిక డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి సిఐ సతీష్ కుమార్ ఎస్సై రాజేష్ వారిని అభినందించారు.

## పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి: వైస్ ఎంపీపీ



**మునగాల,ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్తతోనే వ్యాధి నివారణ సాధ్యమని, విధిగా నివారణ టీకాలు వేయించారని మునగాల వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. సోమవారం మునగాల మండల పరిధిలోని తాడువాయి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వైద్య శిబిరాన్ని బుచ్చి పాపయ్య ప్రారంభించి మాట్లాడుతూ....పశుపోషకులు, రైతులు గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, పాడిరైతులు పశువైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, పశువులకు ఇబ్బందిగా ఉంటే పశువైద్యులను సంప్రదించాలే తప్ప సొంతంగా వైద్యం చేయరాదని సూచించారు.కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది మాతంగి సైదులు, నరేష్, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## యూత్ నాయకుడు ఎస్కే అబీద్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం గాజులరా మారం సర్కిల్ బంధన్ నవాజ్ బస్తీకి చెందిన యూత్ నాయకుడు ఎస్ కే అబీద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, స్నేహితుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మీయ అభిమానులు సన్నిహిత సహెూదరులు మిత్రబృందం హాజరై అబీద్ కు శాలువాలను కప్పి ఆయనకే కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించారు. రానున్న కాలంలో ప్రజాసేవ చేయడానికి పార్టీలో ముఖ్య నేతగా ఎదిగి ప్రజలకు సేవ చేసే విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## కార్యకర్తల బలమే కాంగ్రెస్ బలం

- ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలవాలి..ఎమ్మెల్యే ద్వారానే పార్టీలోకి ఆహ్వానం
- సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** గ్రామ మండల స్థాయిలో ఆయా నాయకులు కార్యకర్తలు అంగీకారం తెలిపితే తప్ప ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేది లేదని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. సత్తుపల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం సోమవారం స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టా దంపతులు కాంగ్రెస్ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ మట్టా దంపతులు కాంగ్రెస్ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరుగుతున్న మొట్టమొదటి కార్యకర్తల సమావేశం అని మమ్మల్ని గెలిపించినందుకు ప్రతి కార్యకర్తకి రుణపడి ఉంటామని తెలిపారు. తమ గెలుపులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అందించాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు పార్టీ తరఫున పోటీ చేసిన అందరం కలిసికట్టుగా గెలిపించాలని కోరారు. ఆపదలో కాంగ్రెస్ పార్టీని వీడిన వారు పార్టీకి అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యేని కాదని ఎవరు పార్టీలోకి రారు.. రాలేరని, ప్రతి గ్రామములో అక్కడ స్థానిక నాయకత్వం ద్వారానే కాంగ్రెస్ పార్టీలోకి ఏ నాయకుడైనా రావాల్సి ఉంటుందని అన్నారు. ఏకాభిప్రాయం లేకపోతే పార్టీలోకి కొత్త వారికి చోటే లేదని, ఈ విషయంలో ఏఒక్క కార్యకర్త కూడా అపోహలకు పోవద్దని కోరా రు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కార్యకర్తలుగా ఉన్న మీరు పోటీ చేసి గెలవాలని అప్పుడే ప్రభుత్వం నుంచే వచ్చే నిధులను ఖర్చు చేయటానికి ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. మేము కూడా గెలిచామనే అహంతో ఉండటం లేదని సామాన్య కార్యకర్తలాగే మీతో పాటు కూర్చుంటున్నామని.. ఎప్పటికీ మీ అభిమానానికి దూరం కాబోమని వాగ్దానం చేశారు. మీ కష్టాల్లో మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని కార్యకర్తలకు తెలియజేశారు. ఒక మహిళ సత్తుపల్లి నియోజకవర్గంలో ఏం చేస్తుందని అవహేళన చేశారని వంద రోజుల్లో ఏం చేయగలదో చేసి చూపించిందని తెలిపారు. హంగు ఆర్భాటాలు వద్దని నిడార నిడారంబరంగా ప్రారంభోత్స వాలు శంకుస్థాపనలు చేద్దామని గ్రూపు రాజకీయాలు చేయొద్దని కార్యకర్తలకు హితవు పలి కారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కూసంపూడి నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, తోట సృజలరాణి, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వెల్ది జగన్మోహన్రావు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో విజయం బిఆర్ఎస్ దే : కేటీఆర్

- పంట కాల్వలలో నీరున్నా పచ్చని పైర్లను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్‌ది
- వ్యవసాయంపై రైతులపై చిత్తశుద్ధి లేని రేవంత్ సర్కార్
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పంటకాల్వలలో నీరున్నప్పటికీ పచ్చని పైర్లను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అని అన్నారు.నల్గొండ జిల్లా పార్టీ లో జోష్ నెలకొన్నదని, ఓటమిపై బాధ పడొద్దని,రెట్టింపు ఉత్సాహం తో ప్రజా సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.తాము ఇచ్చిన ఉద్యోగాల కు సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడని ఏద్దేవా చేశారు.ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయామని,నిరుద్యోగులను,ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందిందని సీఎంగా కేసీఆర్ ఉన్నన్నాళ్ళు అన్నదాతలకు స్వర్ణయుగం అయింది.నల్గొండ లో చివరి బూములకు కూడా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్ దన్నారు .ఇకనైనా మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందాం.ఉమ్మడి నల్గొండ లో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినం.కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. మళ్ళీ ఊర్లలో బోర్లు బండ్ల మోతలు వినబడుతున్నాయి.రైతుల రుణమాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసింది.ఇవ్వాళ బ్యాంక్ లు అన్నదాతలను పిడిస్తున్నాయ్.రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి అన్నదాతలను చెప్పుతో కొడతాం అంటాడు. ఉత్తమ్ ఏమో రైతు బంధు దుబారా అంటున్నాడు. ఇప్పుడు అన్నదాతలు కాంగ్రెస్ వాళ్ళను చెప్పుతో కొట్టాలి. ఎంపీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్నారు.నల్గొండ ఎంపీ ని టిఆర్ఎస్ పార్టీ కనీసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్న అంటున్నాడు. నువ్వేమైన జేబు దొంగవా అని అడుగుతున్న అన్నారు.రేవంత్ కు నల్గొండ ఖమ్మం కాంగ్రెస్ నేతలతోనే డేంజర్ ఉన్నది. నాయనా అది ముందు చూసుకో.నీ పార్టీలోనే ఎక్ నాథ్ షిండే లు వున్నారు రేవంత్ జాగ్రత్తగా ఉండు.పొంకణాల రెడ్డి రేవంత్ రెడ్డి.420 హామీలు నెరవేర్చే దాకా నిన్ను వదలం.పోరాటం చేస్తామని హెచ్చరించారు.పార్లమెంటు ఎన్నికల తర్వాత బీజేపీ లోకి పోయే మొట్టమొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి.కేస్ లు తప్పించుకునెందుకు బీజేపీ లో చేరుతాడన్నారు.సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి కనీస సోయి లేదని అన్నదాతలు చస్తున్నా పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేస్ లు పెట్టుడే కాంగ్రెస్ కు అలవాటు అయిందని కేస్ లతో మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారు.కాంగ్రెస్ దొంగలు ఫోన్ ట్యాపింగ్ అంటూ నానా యాగీ చేస్తున్నారు. ఒక్కటి కూడా నిజం కాదు. బధనామ్ చేసుడే కాంగ్రెస్ నైజం అని విమర్శించారు.కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కుతున్నారని,కాంగ్రెస్ వాళ్ళను ఎక్కడ తిరగనియ్యం.ఎక్కడికక్కడ నిలదిస్తాం.ఇక కేసీఆర్ ప్రతాపం చూస్తారని సవాల్ చేశారు. తెలంగాణ ప్రజలకుకేసీఆర్ అంటేనే భరోసా ధైర్యం కేసీఆర్ భరోసా ఇవ్వగానే అన్నదాతలు చాలా ధైర్యం గా వున్నారన్నారు.పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ ఫిరాయింపులపై ఆయన మాట్లాడుతూ పనికి రాని చెత్త ఇప్పుడు పార్టీ నుండి బయటకు పోతుంది.ఎవ్వరు పార్టీ మారినా ఎం నష్టం లేదు.సాగర్ డ్యామ్ పైకి పొయ్యి దమ్ము లేదు కాంగ్రెసు వాళ్లకు సాగు నీళ్లు ఇవ్వంటే తప్పించుకుతిరుగుతున్నరని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులను చెప్పులతో సమాధానం చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఎంపీ లింగయ్య యాదవ్.నల్గొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి.ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి లతోపాటు జిల్లా కు చెందిన మాజీ శాసనసభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**కేసముద్రం, ఏప్రిల్ 1, (నినాదం న్యూస్):**
ఈరోజ కేసముద్రం స్టేషన్ బడి తండా కి చెందిన రేష్మ - దేవ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రామ-నాగేశ్వర్ రావు ఆశీర్వదించారు.వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, బలు,ఎండి అయుబ్ ఖాన్, తరాల సుధాకర్, చెక్రు నాయక్, విజయ్, బిచ్చు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నడికుడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పరకాల ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడి కూడమండల కేంద్రంలో రుద్రమాదేవి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2203,కామన్ గ్రేడ్ రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో జమ వేస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం మార్కెట్ లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కుమారస్వామి,వివో అధ్యక్షురాలు తాళ్ల పెల్లి స్రవంతి,ముత్యం లక్ష్మి, రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తరాల అర్చన వీరేష్ యాదవ్



**కేసముద్రం ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
కేసముద్రం స్టేషన్ బడి తండా కి చెందిన రేష్మ - దేవ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సహాయం చేసిన కేసముద్రం మండల నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజేందర్ రెడ్డి ధనమ్మ, ప్రియాంకా, వీరన్న, తదితరులు పాల్గొన్నారు...

## క్వారీ వాహనాల భారీ లోడ్‌లు అధ్వాన్న స్థితిలో రోడ్లు



**కేసముద్రం, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
కోమటిపల్లి గ్రామం కోక్య తండా గత ఆరు నెలల నుంచి తండావాసులు చాలా అవస్థలకు గురవుతున్నారు విషయానికెళ్తే అయ్యగారి పల్లి దరిదాపుల్లో అడవిలో గ్రానైట్ సంస్థ వాళ్ళు గ్రానైట్ బిజినెస్ చేస్తున్నారు అయితే ఆ వేస్టేజ్ ఉన్న గ్రానైట్స్ మట్టి పోయడానికి కోమటిపల్లి శివారులో భూమిని తీసుకున్నారు అది వయా కోక్య తండా పైనుంచి వెళ్తా ఉంది ఆ దారి గత దాదాపు సంవత్సరం నుంచి స్టార్ట్ చేశారు. ములస్తంభం నుంచి కోమటిపల్లి కి వెళ్లే దారిలో కొక్య తండా రోడ్ మీద నుంచి ఆ వేస్టేజ్ తీసుకెళ్తున్న గ్రానైట్స్ ని పెద్ద టిప్పర్లు ఆ రోడ్లన్నీ ఎక్కడికి అక్కడ పగిలిపోయాయి . ఆ గ్రానైట్స్ టిప్పర్ లో తీసుకువచ్చే రోడ్లు నుంచి వచ్చే దుమ్ము దులికి తండావాసులు అనారోగ్యానికి గురవుతున్నారు రెక్క ఆడితే కానీ డొక్కాడని, మరియు కూలి పనులు చేసుకుని,వ్యవసాయ పనులు, చేసుకుని బతికే తండావాసులు అనారోగ్యానికి పాలై హాస్పిటల్ ల పాలవుతున్నారు మరియు ఆర్థికంగా కూడా ఇబ్బందుల పాలవుతున్నారు . ఇలా అనారోగ్యం పాలవుతున్నారని ఆ గ్రానైట్ సూపర్వైజర్ రోడ్డు పైన పాడైపోయిన రోడ్డుపైన మొత్తం మట్టి పోయించి దుమ్ము ధూళి వస్తుందని పైన నీళ్లు పోయిస్తున్నారు అయితే దీనివల్ల వాహనాలు, బైక్లు ఇవి మొత్తం బురద అవ్వడంతో స్కిడ్ అయి కింద పడిపోతున్నారు యాక్సిడెంట్లు యాక్సిడెంట్లు అవుతున్నాయి. అనారోగ్యానికి బాధపడుతున్న ఈ కోక్య తండావాసుల బాధను పట్టించుకోని కచ్చితంగా ములాస్తంభం నుంచి కోమటిపల్లి వయా కోక్య తండా రోడ్డు తక్షణమే రోడ్డు శంకుస్థాపన చేసి రోడ్డుపన్నులు పూర్తి చేయాలని మరియు ఆ గ్రానైట్ సంస్థ వాళ్లకు వేరే దారిని చూపించాలని స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ని మరియు ఈ ప్రభుత్వం మీద మాకు పూర్తి నమ్మకం ఉందని,రాష్ట్ర ప్రభుత్వానికి అంతర్జాతీయ క్రీడాకారుడు, మరియు తండావాసి అయిన ఇస్లావత్ ఆలోజీ నాయక్ విజ్ఞప్తి చేస్తున్నాము.

## గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ. ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగమ్మ జాతర లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ జాతర ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు మనందరిపై ఉండాలని కోరుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకురాలు మాజీ ఎంపిటిసి గాయం రజిత ఎంపీటీసీ అప్పనబోయిన వెంకటమ్మ వెంకటయ్య, బంటు రామచంద్ర, చిమట ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు




కేసముద్రం, నినాదం న్యూస్ : కేసముద్రం మండల కేంద్రంలో ని మార్కెట్ బజార్ లో బనిశెట్టి రైతు చికెన్ బజార్ ప్రాంగణంలో ప్రయాణికులు ప్రజల దహార్తి తీర్చేందుకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా సోమవారం శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ప్రారంభోత్సవం చేసి ప్రజలకు త్రాగునీరును అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బనిశెట్టి వెంకటేష్ విజయ దంపతులను అభినందిస్తున్నామని, ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజల దీవెనలతో పాటు దేవుని దీవెనలు కూడా ఉంటాయని వారు అన్నారు,ప్రతి సంవత్సరం ఈ రీతిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వీరి కుటుంబాన్ని దేవుడు దీవించాలని కాంగ్రెస్ నాయకులు సంజీవ్ గంట సంజీవరెడ్డి దీవించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు,పి డి ఎస్ ఎస్ అధ్యక్ష కార్యదర్శులు విజయ వెంకటేష్ లను అభినందించారు.కేసముద్రం మండల కేంద్రంలో ని మార్కెట్ బజార్ లో బనిశెట్టి రైతు చికెన్ బజార్ ప్రాంగణంలో ప్రయాణికులు ప్రజల దహార్తి తీర్చేందుకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా సోమవారం శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ప్రారంభోత్సవం చేసి ప్రజలకు త్రాగునీరును అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బనిశెట్టి వెంకటేష్ విజయ దంపతులను అభినందిస్తున్నామని, ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజల దీవెనలతో పాటు దేవుని దీవెనలు కూడా ఉంటాయని వారు అన్నారు,ప్రతి సంవత్సరం ఈ రీతిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వీరి కుటుంబాన్ని దేవుడు దీవించాలని కాంగ్రెస్ నాయకులు సంజీవ్ గంట సంజీవరెడ్డి దీవించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి మహేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి ,విలేజి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి , ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ , యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్ చిన్న వెంకన్న నాగన్న తరాల వీరేష్ పాస్టర్ శ్రీధర్ మండల కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు ప్రజలు టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి మహేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి ,విలేజి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి , ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ , యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్ చిన్న వెంకన్న నాగన్న తరాల వీరేష్ పాస్టర్ శ్రీధర్ మండల కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక హక్కులకై సంఘటితంగా ఉద్యమిద్దాం

- సిఐటియు మండల కన్వీనర్ రాపోలు వీరన్న
- భవన నిర్మాణ కార్మిక సంఘం చిట్యాల గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొర్రూరు (పెద్దవంగర) 01 ఏప్రిల్ (నినాదం న్యూస్):**
భవన నిర్మాణ కార్మిక హక్కులను సాధించుకోవడానికి సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు పెద్ద వంగర మండల కన్వీనర్ రాపోలు వీరన్న పిలుపునిచ్చారు. సోమవారం పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో మండల కన్వీనర్ రాపోలు వీరన్న ఆధ్వర్యంలో చిట్యాల భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుంటుక కుమార్ ఉపాధ్యక్షుడిగా అనపురం మహేందర్, కార్యదర్శిగా వల్లపు వెంకన్న, కోశాధికారిగా రాపోలు సోమేశ్, సహాయ కార్యదర్శిలుగా పిట్టల రమేష్, పాక శ్రీను, పిట్టల రాములు, సభ్యులుగా నారబోయిన వెంకట నారాయణ, పులిగుజ్జ అశోక్, జెట్టి సోమన్న, పాలవెల్లి సోమేశ్, మరో 60 మంది సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు కన్వీనర్ రాపోలు వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా రాపోలు వీరన్న మాట్లాడుతూ అనుక్షణం కార్మికుల పక్షాన పోరాడేది సిఐటియు అని ప్రతి ఒక్కరూ భవన నిర్మాణ కార్మిక హక్కులను సాధించుకునేందుకు సిఐటియు సమక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఇక కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అశోక్, సుధాకర్, సతీష్, సురేష్, మురళి తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ కడియం మాదిగలకు అన్యాయం చేస్తే చిత్తుగా ఓడిస్తాం



**పరకాల ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :**
మాదిగల అవకాశాన్ని కాజేస్తున్న కడియం శ్రీహరి కుటుంబం బిఆర్ఎస్ కాంగ్రెస్ లో ఆధిపత్యం చెలాయిస్తు మాదిగలను అణచివేస్తున్నారని ఖబర్దార్ కడియం శ్రీహరి మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే చిత్తుచిత్తుగా ఓడిస్తాం అని ఎమ్మార్పీఎస్ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి మంద రాజు మాదిగ అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి మంద రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సోమవారం పరకాలలో నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ కాంగ్రెస్ మాదిగలను మోసం చేస్తు అవకాశాల్ని కాలరాస్తున్నటువంటి రెండు పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పి తీరుదామని కడియం శ్రీహరి ని మాదిగ ద్రోహిగా గుర్తిస్తూ గ్రామాల్లోకి మాదిగల పల్లెలోకి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను రానివ్వమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలోచాతల రమేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగోవింద రవి మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుబొచ్చు ప్రశాంత్ మాదిగ. ఎంఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుబుర్ర జైపాల్ మాదిగ.ఇనుగురి రాజేష్ మాదిగ.నదునూరు రఘు మాదిగ.వేల్పుల ప్రసాద్ మాదిగ. మరియు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పరకాలలో దళిత కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ



**పరకాల ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** సోమవారం ఆర్డీవో ఆఫీస్ నుండి పరకాల ఆర్టీసీ డిపో వరకు బైక్ ర్యాలీ మరియు అంబేద్కర్ దగ్గర దళిత కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బొచ్చు దిలీప్ మాట్లాడుతూవరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా దొమ్మటి సాంబయ్య కి ఎంపీ టికెట్ ఇవ్వాలి.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 12 సంవత్సరాలుగా పోలీస్ ఉద్యోగ అవకాశాన్ని వదులుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అప్పటినుండి నేటి వరకు ఏ బాధ్యత ఇచ్చిన కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన సాంబయ్యకు ముఖ్యమంత్రి ఆలోచించి మాదిగ కులానికి చెందిన దొమ్మటి సాంబయ్య కి ఎంపీ పార్లమెంట్ టికెట్ ఇస్తే పార్టీలకు అతీతంగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవిందా సురేష్ .బోచ్చు జితేందర్. మడికొండ లలిత. బొచ్చు చిన్ని.. బొట్ల ప్రభాకర్. బొచ్చు సుగుణాకర్ మడికొండ రవి. గోవింద రాజేందర్.గోవింద ప్రకాష్. మేకల దేవేందర్. ఏకు రమేష్. దుప్పటి రాజేష్. బొచ్చు భద్రయ్య. కీర్తి నర్సింగం బొచ్చు పౌలు. ఓంటేరు సదానందం. గుర్రం సంజీవ్. బొచ్చు కొమురయ్య.ఒంటెరు గోపి. గుర్రం కిషన్ గోవింద సాధయ్యా. బొచ్చు విష్ణు. పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్

- పార్టీ అధ్యక్ష పదవికి సభ్యత్వానికి చినరామయ్య రాజీనామా
- కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయానికి కృషి చేస్తా



**మిర్యాలగూడ, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అడవిదేవులపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు కూరాకుల చిన రామయ్య ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్టు అయింది. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన రామయ్య మాట్లాడుతూ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తో 40 సంవత్సరాలు నుంచి తనకు అనుబంధం ఉందని జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జానారెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం క్రియాశీలకంగా పని చేసేందుకు తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవం అనుబంధంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తాను కృషి చేస్తానని కూరాకుల చిన రామ ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీలో తొలి వికెట్ పడిందని రాబోయే రోజుల్లోనే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తుంది.


## పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి పై అవగాహన కలిగి ఉండాలి

- ఆర్డిఓ / ఏ ఆర్ ఓ, జి.శ్రీనివాస్



**మిర్యాలగూడ.ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**
ఎన్నికల పోలింగ్ అధికారులు నియమ నిబంధనలపై సరియైన అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ ఆర్డీవో , ఏ ఆర్ ఓ.గూడూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పిఓ ఏపీఓలకు స్థానిక కేఎన్ఎం డిగ్రీ కాలేజీ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిఓలు మరియు ఏపీవోలు ఎన్నికల నియమాల పై మరియు పోలింగ్ కేంద్రంలో నిర్వహించే విధులపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని, అలా అవగాహన కలిగి ఉన్నప్పుడే పారదర్శకంగా, ఎటువంటి సమస్యలు లేని ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ బాలాజీ నాయక్, జవహర్ లాల్ మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య, అంబటి శీను, రామచంద్రు, జనార్ధన్, గోవర్ధన్, సైదులు, వెంకటరెడ్డి, సైదిరెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ స్థాయిలో నిఖిల్ ప్రతిభ



**కోదాడ,ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):**
అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన దార్ల నిఖిల్ స్కెచ్చింగ్ కాంపిటేషన్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించారు. హుజూర్నగర్ పట్టణంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్న నిఖిల్ సెప్టెంబర్ నెలలో నిర్వహించిన పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో బ్రౌన్ మెడల్, జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిఖిల్ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

### -బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు ఉప్పు కృష్ణ



**చౌటుప్పల్ ఏప్రిల్ 1( నినాదం న్యూస్ ):** డిసెంబరు 9 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని అమలు చేయాలని రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రకటన చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. చాలామంది రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చారని అవి సకాలంలో చెల్లించకపోవడంతో బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నారని నోటీసులు పంపడం ఇండ్ల మీదికి అధికారులను పంపడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని రైతులు భయాందోళన పెరిగి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తక్షణమే రెండు లక్షల రుణమాఫీపై ప్రకటన చేయాలని అదే విధంగా బ్యాంకర్లు రైతుల జోలికి వెళ్లకుండా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము బోనస్ 500 ఇస్తామని ఎన్నికల హామీలో ప్రకటన చేశారని ఈ పంట నుంచి దాన్ని వర్తింపచేయాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం చలువ పందిళ్లు వేయాలని డిమాండ్ చూస్తున్నాము అని అన్నారు.

## యస్‌సి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణకు 28న కౌన్సిలింగ్

**కోదాడ టౌన్, ఏప్రిల్ 1( నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని యస్ సి స్టడీ సర్కిల్ లో మూడు నెలల ఫౌండేషన్ కోర్స్ తో పాటు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు, గ్రూప్-, బ్యాంకింగ్ సర్వీసెస్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ మొదలగు ఉద్యోగాలకు కు రెసిడెన్షియల్ విధానం లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి లత మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ . రాములు ఒక ప్రకటనలో తెలియజేసినారు. వంద మంది యస్ సి అభ్యర్థులకు మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మూడు లక్షల సంవత్సర ఆదాయం ఉన్న యస్ సి అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఇందు కోసం దరఖాస్తు చేసుకున్న వారే కాక దరఖాస్తు చేసుకోని గ్రాడ్యుయేట్లు సైతం ఈ నెల 28 న స్టడీ సర్కిల్ లో ఉదయం 10 గంటలకు మొదలయ్యే కౌన్సిలింగ్ కు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 99891 29935 లో సంప్రదించగలరు.

## పోలీస్ తనిఖీలలో రెండు లక్షల నగదు పట్టివేత



**చింతపల్లి ,ఏప్రిల్1( నినాదం న్యూస్) :** మండలంలోని వీటి నగర్ సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ జలాల రిజర్వాయర్ వద్ద ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్ వద్ద సోమవారం స్థానిక ఎస్సై భీమనముని యాదయ్య సుమారు రెండు లక్షల 43 వేల రూపాయలను వాహనాల తనిఖీలలో భాగంగా స్వాధీనపరుచుకున్నారు. స్టాటిస్టికల్ సర్వీసెస్ టీం తో కలిసి గౌడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా డబ్బులు తరలిస్తున్న గుంటూరు జిల్లా , రెంటచింతల మండలం, తుమ్మకోట గ్రామానికి చెందిన చేత్రియాల సైదారావు వద్ద ఒక లక్ష 44 వేల రూపాయలు, నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఎల్లబోయిన నాగరాజు వద్ద 99 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని పంచనామ నిర్వహించిననంతరం , సేఫ్ కస్టడీ కోసం నల్లగొండ డిటిఓ కు పంపించినట్లు ఎస్సై యాదయ్య తెలిపారు.

## కేసీఆర్ ది రైతు భరోసా యాత్ర కాదు నాటకపు యాత్ర



**తుంగతుర్తి,ఏప్రిల్ 01(నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన యాత్ర రైతు భరోసా యాత్ర కాదని పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం చేసిన నాటకపు యాత్ర అని నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య గౌడ్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మొదట రైతు భరోసా యాత్ర షెడ్యూల్ ప్రకారం ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి నుండి అరవపల్లి వరకు జాతీయ రహదారి365 బి వెంట ఎండిన పంట పొలాలను పరిశీలించాలని నిర్ణయించుకున్నప్పటికీ ఆ ప్రాంతంలో ఎండిన పొలాలు లేకపోవడంతో చివరికి గత్యంతరం లేక తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువకు దూరంగా ఉన్న గతంలో ఎండిన పొలాన్ని పరిశీలించినట్లు ఫోటోలకు ఫోజులు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లడం మానుకొని ప్రజాసేవకు పాటుపడాలని సూచించారు.

## కనుల పండువగా బొడ్రాయి వార్షికోత్సవం



**కోదాడ,ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో శీతలమాత నాభిశిల (బొడ్రాయి) ఆరవ వార్షికోత్సవం కనుల పండువగ జరిగింది. తెల్లవారుజాము నుండే పట్టణంలోని నలుమూలల నుండి మహిళలు వేల సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున జలాభిషేకాలు జరిపి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆవుల రామారావు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో గత ఆరు సంవత్సరాలు క్రితం బొడ్రాయి పునా ప్రతిష్టించిన నాటి నుండి పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున్న ప్రతిష్ట కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొచ్చు చందర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి

**పరకాల ఏప్రిల్ ఒకటి (నినాదం న్యూస్) :** పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొచ్చు చందర్ గత కొద్ది రోజుల కిందట టూ వీలర్ బైక్ పై వెళుతున్న క్రమంలో యాక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్లో కాలికి తీవ్ర గాయాలవ్వడం వల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి బొచ్చు చందర్ ను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది వారికి ధైర్యం చెప్పి ఆరోగ్యాన్ని మంచిగా కాపాడుకోండి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల, నడికూడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, ఇనగాల రమేష్, ఉడుత సంపత్, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పూర్వవైభవం రానుంది

### -బాజిరెడ్డిని ఎంపీగా గెలిపించుకొని తీరుతాం
### -బాజిరెడ్డి ప్రజల మనిషి మాటలు చెప్పే నాయకులు జీవన్ రెడ్డి అరవింద్ లు
### -మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** బాజిరెడ్డి ప్రజల మనిషి అని మాటలు చెప్పే నాయకులు జీవన్ రెడ్డి, అరవింద్ లని ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, జడ్పీ చైర్మన్ విఠల్ రావు, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో బీ అర్ ఎస్ కు ఒక బ్రేక్ పడిందని, మనం ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపట్టి నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సాధ్యం కానీ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఏవైతే దొంగ హామీలు ఇచ్చినారో వాటిని నమ్మి ప్రజలు కొద్దిగా భ్రమలో పడ్డారని తప్పిస్తే కాంగ్రెస్ తో ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్రంలో కొందరు పార్టీలు మారుతున్నారని, ఈ జిల్లాలో కూడా కొందరు నాయకులు పార్టీ లు మారుతున్నారని ఏం పర్వాలేదు డబ్బుల కోసమో అధికారం కోసమో పనుల కోసమో మన పార్టీ వదిలిపెట్టి పోతున్నారని, వాళ్ల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసలు రూపం వంద రోజుల్లోనే బయటపడిందని అన్నారు. జిల్లాలోని నాయకులు కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదు మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఎవడి తోనైన సరే పెట్టుకోడానికి నేను సిద్ధంగా ఉన్నానని, మా నాయకులు కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నిజామాబాద్ లో జీవన్ రెడ్డి ఎవరికి తెలియదని, కరీంనగర్ లో పోటీ చేస్తానంటే వారు ఒప్పుకోలేదని అన్నారు. జీవన్ రెడ్డి ఎక్కడన్నా అభివృద్ధి చేశాడా అని ప్రశ్నించారు. ప్రజలకు సమస్యలు వస్తే ఎప్పుడైనా మంచి చెడ్డకు వచ్చాడా అని అలాంటి వ్యక్తికి ఓట్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. మన పులి నిన్ననే బయటకు వచ్చాడని కూతురు జైలు లో ఉన్న, పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతాంగానికి కెసిఆర్ అండగా నిలవడం అంటే ప్రజలపై ఎంతటి. . . కాంగ్రెస్ అబద్ధపు మాటల వల్ల అధికారం కోల్పోయం : బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ బడా జూట కోర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ అబద్ధపు మాటల వల్ల అధికారం కోల్పోయామని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. పది సంవత్సారాలు జిల్లాకు సేవ చేశామని ప్రజల మద్యలో ఉన్నామని, బీ అర్ ఎస్ నాయకుల మీద ఎలాంటి వ్యతిరేకత లేకున్నప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చూసి ఓట్లు వేశారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలని, కరెంటు కోతలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు పార్టీలు మారుతున్నారని ఎద్దేవ చేస్తున్న నాయకుల్లారా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి సి సి ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, కేశవరావు, సురేష్ రెడ్డి స్పీకర్, పొన్నాల లక్ష్మయ్య లు మా పార్టీలోకి వచ్చారన్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడకు వెళ్ళే వాళ్ళను పట్టించుకోవడం అవసరం లేదని, పార్టీ లో ఉండి పార్టీ కోసం పని చేసే వాళ్ళు గట్టిగా ఉన్న వాళ్లు చాలు అన్నారు. ప్రజల దీవెనలు ఉంటే చాలు గెలిచి వస్తామన్నారు. ఐదేళ్ళు ఏ నాడు అరవింద్ పని చేయలేదని, అందుకే తనను చూసి కాకుండా మోడీని చూసి ఓట్లు వేయాలని కోరుతున్నారన్నారు. మాధవ్ నగర్ బ్రిడ్జ్ కోసం 90 కోట్లు బడ్జెట్ అయితే అందులో నుంచి కేంద్రం 30 కోట్లు మాత్రమే నిధులు ఇచ్చారని, 60 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు ఇచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్రం 30 కోట్లతో మూడు పిల్లర్లు కూడా కట్టడానికి సరిపోవని ఎద్దేవా చేశారు. పసుపు ధర అరవింద్ వల్ల పెరిగిందని చెబుతున్నారని, 2010 లోనే పసుపు ధర 17000 పలికిందని గుర్తు చేశారు. మనది సెక్యులర్ పార్టీ అని మన నాయకులు కెసిఆర్ అన్ని మతాలను గౌరవించి ఆదరించారన్నారు. నేను గెలిస్తే ఐదు ఏళ్ళు మీకు సేవ చేస్తా మీ ఆశీర్వాదం నాకు కావాలని కోరారు. ఇంతకు ముందు ఎంపీ లు చేయని పని నేను గెలిస్తే చేసి చూపిస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్ కార్పొరేటర్లు ధర్మపురి, అక్బర్ హుస్సేన్, విక్రం గౌడ్, రవిచంద్ర,మురళి,మైనారిటీ నాయకులు బిల్లా మహేష్, దండు శేఖర్, ఇమ్రాన్, బబ్లూ ఖాన్, దారం.సాయిలు, మురళి, మీసాల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ న్యాయవాదులకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియోషన్ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లా కోర్టులోని డిఎల్ఎస్ఎ హాల్లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. నూతన కమిటీ బార్ అండ్ బెంచ్ సహకారంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఎన్నికల అధికారి ఆముదాల సుదర్శన్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంధర్భంగా నూతన అధ్యక్షులు మలెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ బార్ లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం చేయడం, జూనియర్ న్యాయవాదులకు సహకారాన్ని అందించడం, సెమినార్ నిర్వహించడం తోపాటు అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు పి. రాజు, జాయింట్ సెక్రెటరీ సురేష్, కోశాధికారి దీపక్, గ్రంథాలయ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్,మహిళ ప్రతినిధి కవిత రెడ్డి కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, రాజలింగం, కృపాకర్ రెడ్డి,ఆజార్ కిషన్ రావు, పి వెంకటేష్, విగ్నేష్, బట్టు మాణిక్ రాజ్, బి రవి, నీరజ రెడ్డి, అరటి నారాయణ, శివాజీ, రజిత, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- **వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడా**
- **ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలి**
- **ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి**
- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి.**



**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 1(నినాదం న్యూస్):** అన్ని ప్రాంతాలలో యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ,తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని , అవసరమైతే వీటిని పెంచాలని సి ఎస్ తెలిపారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు తో పాటు,మరో వైపు 2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. రిజర్వాయర్లు నిండుకోవడం, భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో పట్టణాలు, గ్రామాలు మారుమూల గిరిజన ప్రాంతాలలో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తాగునీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని ,తాగు నీటి సమస్య పరిష్కారం కోసం వేసవి కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకుని మండల స్థాయి గ్రామస్థాయి, వార్డు స్థాయిల్లో ప్రత్యేక అధికారులను నియమించి తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చేయాలని సూచించారు. తాగునీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మిషన్ భగీరథ నీటి తో పాటు, స్థానికంగా వనరులను ఉపయోగించుకొని తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. రాబోయే రెండు నెలలు ప్రత్యేకమైన ప్రణాళికతో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలని , చిన్న చిన్న పనులైన మరుగుదొడ్ల మరమ్మతు ,విద్యుత్, పాఠశాల బోర్డులు, తలుపులు కిటికీల లాంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పనుల కోసం మండల స్థాయిలో వర్క్ షాప్స్ నిర్వహించాలని,,చిన్న చిన్న పనులు పూర్తి చేసిన తర్వాత పెద్ద పనులు చేపట్టాలని,జూన్ 10 వరకు ఈ పనులన్నీ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత వేసవి కంటే ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరుగుతున్న నేపథ్యంలోప్రజలను వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తం చేయాలని , వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించాలని, జిల్లా స్థాయిలో ఒక టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఆశ వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయాలని చెప్పారు. ఏ సమయంలో బయటకు వెళ్లాలి . తప్పనిసరి బయటికి వెళ్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డి ఆర్ డి ఏ పి డి నాగిరెడ్డి, డిపివో మురళి, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు,ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ,మెడికల్ అండ్ హెల్త్ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# అలరిస్తున్న నందిని నాటకోత్సవాలు





**మిర్యాలగూడ ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** అంతరించిపోతున్న కలలకు జీవం పోస్తున్న నందిని నాటకోత్సవాలు అని మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. మిర్యాలగూడ మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు నందిని నాటకోత్సవాల్లో భాగంగా (మూడవరోజు) సోమవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతినివెలిగించినాటకోత్సవాన్ని ప్రారంభించారు. పద్య, సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపే విధంగా ఉండాలన్నారు. నిర్వహించిన జేఎంజే నాట్యమండలి విజయవాడ వారిచే "రక్తపాశం"పద్య నాటకం"నాలోన నీవే" సాంఘిక నాటిక శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారిచే ప్రదర్శించారు."జీవనయానం" సాంఘిక నాటిక జనచైతన్య ఒంగోలు వారిచేనవజ్యోతి కళానిలయం జడ్చర్ల మహబూబ్నగర్ జిల్లా వారిచే "మైరావణ" పద్య నాటకం. నాటికల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళాకారులకు కమిటీ వారిచే ప్రశంసా పత్రాలు పారితోసకం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు ,ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, గ్యార సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్ , దుర్గి శ్రీనివాస శర్మ, రామలింగాచారి, యడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, శ్రీనివాసరావు, మిర్యాలగూడ సంస్కృత కళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నూతనకల్ ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మండలంలో గుండ్లసింగారం, దిర్శనపల్లి,నూతనకల్ రెండు, మూడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి లాభపడాలని దళారులకు విక్రయిస్తే మోసపోతారని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యాన్ని 2183 రూపాయలు, మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో లభిస్తుందని రైతులు ఉపయోగించుకొని లాభపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సురేష్, డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం కరుణాకర్, సిసి సరస్వతి, ముత్తయ్య, ఆర్ఐ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చింతపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయం సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి, సి ఇ ఓ. రాజశేఖర్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, ఏ ఐ ఒ. లు నరసింహ, మౌనిక, నల్ల రఘు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా క్విజ్ జాతీయ స్థాయికి ఎంపికైన కోదాడ పాఠశాల



**కోదాడ టౌన్, ఏప్రిల్ 1( నినాదం న్యూస్):** భారత ప్రభుత్వ క్రీడా సాధికార సంస్థ కేంద్ర యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో 8నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు శారీరక వ్యాయామం క్రీడల పట్ల అవగాహన కోసం గత మూడు సంవత్సరాల నుంచి ఫిట్ ఇండియా క్విజ్ నిర్వహిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రాథమిక పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన జట్ల నుంచి రాష్ట్ర ఫైనల్స్ ద్వారా ఒక్క జట్టును జాతీయ ఫైనల్స్‌కు ఎంపిక చేస్తారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో వేల పాఠశాలల నుంచి ప్రాథమిక పరీక్ష తర్వాత ఫిట్ ఇండియా ఫైనల్స్ కు 8 పాఠశాలలు ఎంపిక చేసారు. ఈ రోజు సెమీ ఫైనల్ మరియు ఫైనల్ క్విజ్‌ను ఆన్లైన్ లో నిర్వహించారు. ఈ పోటీలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ కోచ్ ల ప్రత్యక్ష పర్యవేక్షణ లో ఆన్లైన్ లో క్విజ్ పోటీలు జరిగాయి. తేజ విద్యాలయ కొమరబండ కోదాడ విద్యార్థులు పల్లా హృతిక్ కొండ్ర నవీన్ కుమార్ లు రాష్ట్ర స్థాయి ఫిట్ ఇండియా క్విజ్‌లో 100 పాయింట్లు సాధించి విజేతగా నిలిచారు. ఏప్రిల్ చివరి వారంలో న్యూఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి ఫైనల్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి విజేతలుగా వీరు 2,50,000/- బహుమతి గెలవడం జరిగింది. జాతీయ ఫైనల్స్ లో గెలిచిన జట్టుకు 35 లక్షల రూపాయలను బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. హైదరాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు 30 పాయింట్లతో ద్వితియ స్థానం , 20. పాయింట్లతో కెనడి గ్లోబల్ స్కూల్, తృతీయ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ , %శ్రీ% 4వ స్థానం సాధించారు. విజేతలైన తేజ విద్యాలయ విద్యార్థులు హృతిక్ మరియు నవీన్ లను ఫిట్ ఇండియా క్విజ్ పర్యవేక్షణ కోసం కోదాడ వచ్చిన స్కూల్ స్పోర్ట్స్ అథారిటీ ఇండియా హైదరాబాద్ కబడ్డీ కోచ్ ఎ. శ్రీనివాసరావు మరియు పాఠశాల ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి అభినందించడం జరిగింది.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### -ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌన్సిలర్ నరేష్



**జమ్మికుంట ఏప్రిల్ 01:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలోనీ దారు సలాం మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటూ తమ భక్తిని చాటుకుంటారని అలాంటి సమయంలో వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని నరేష్ అన్నారు. అలాగే వారి ఇండ్లలో ఉన్న ముస్లిం మహిళలకు బిర్యానీ ప్యాకెట్లు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం మజీద్ పెద్దలు యువకులు శ్రీపతి నరేష్ కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అల్లా ఆశీస్సులతో సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**జగిత్యాల, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
ప్రతిరోజు కలెక్టరేట్ కు వచ్చే సందర్శకుల దాహార్తి తీర్చుకునేందుకు యూనియన్ నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో టి ఎం జి ఓ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి హన్మంతు రావు, యూనియన్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):**
సుడా చైర్మన్ గా నియమితులైన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని స్థానిక అంబెద్కర్ స్టేడియంలోని డిస్ట్రిక్ట్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నడక సమయంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వాకర్స్ ను కాలసుకోవడం సంతోషంగా ఉందని పార్టీ లకు అతీతంగా స్నేహ భావంతో ఉండాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ లో 30సంవత్సరాల నుండి పనిచేస్తున్నానని నేను పార్టీ కష్ట కాలంలో కూడ పార్టీని వొదిలిపెట్టలేదని నేను చేసిన సేవకు కాంగ్రెస్ గుర్తింపు ఇచ్చిందని పార్టీ ఇచ్చిన గౌవురవాన్ని నిలబెడుతనాని అన్నారు. వాకర్స్ సభ్యులు ఏవేని సమస్యలు ఉంటే తప్పకుండ తీర్చుతనని నన్ను కలవాలని కోరారు. ఈ సందర్బంగా అసోసియేషన్ బాద్యులు గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, గుడిపాటి రమణారెడ్డి, అధ్యక్షులు కన్నం శ్రీనివాస్ సూడ చైర్మన్ ని ఘనంగా సన్మానించారు. వాకర్స్ సభ్యులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. 303 గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు మాట్లాడుతూ, నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని అటువంటి నాయకుడు సుడా చైర్మన్ గా నియమితులు కావడం పట్ల అందరం సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పి కిషన్ రావు, చాడ రవీందర్ రెడ్డి, డి అశోక్ ఆడెపు కమలాకర్, పోలీస్ సత్తన్న, సుమన్, పార్ధసారథి, శ్రీధర్ రెడ్డి, తోడుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- వెదురుగట్టలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**
రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలం వెదురుగట్టలో శ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వరి ధాన్యం బస్తాను తూకం వేసి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు యాసంగి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. వరి పంట దాదాపు కోతకు వచ్చిందని, కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యత తో తీసుకువస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అదనపు డిఆర్డిఓ సునీత, డిపిఎం ప్రవీణ్, ఏపీఎం నర్మదా, మండల వ్యవసాయ అధికారి వంశీ, సివిల్ సప్లైస్ డీటీలు ఉషా, కమలేశ్, అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సాగునీళ్లు లేక రైతులు ఆగమైపోతున్న ప్రభుత్వానికి కనికరం లేదు

- బోయినపల్లి మండలం శాభాష్ పల్లి వద్ద నీళ్లు అడుగంటిపోయిన మధ్యమానేరు ప్రాజెక్టు పరిశీలన
- గోదావరి లో రోజుకు వేల క్యూసెక్కుల నీళ్లు వృధాగానే సముద్రంలో కలుస్తున్నాయి
- మేడిగడ్డ వద్ద చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రాజెక్టులను గాలికొదిలేసింది
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్ ):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం, అసమర్థత కారణంగానే మేడిగడ్డ దగ్గర గోదావరి నది నుంచి వేల క్యూసెక్కుల నీళ్లు వృధాగా వెళ్లి సముద్రంలో కలుస్తున్నాయని తెలంగాణలో గత పదేళ్ళలో లేని కరువు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బోయినపల్లి మండలం శాభాష్ పల్లి వద్ద నీరు అడుగంటిన మధ్యమానేరు ప్రాజెక్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, మేడిగడ్డ వద్ద మూడు ఫిల్లర్లు కుంగినాయనే సాకుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను గాలికొదిలేయడంతోనే ఈ యాసంగి సీజన్ లో ఎన్నడూ చూడని కరువు వచ్చిందని మేడిగడ్డ కుంగిన పిల్లర్ల దగ్గర చర్యలు తీసుకుని ఉంటే ఇయ్యాల ప్రాజెక్టులు అడుగంటి పోయేవి కాదని వరి పంటలు కూడా ఎండకుండా ఉండేవని పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ సృష్టించిన కరువని దుయ్యబట్టారు. తెలంగాణ లోని సాగునీటి ప్రాజెక్టులన్నీ డెడ్ స్టోరేజీకి పోతున్నాయని ఇప్పుడు సాగునీళ్లు లేక పంట పొలాలు ఎండినాయని...రాబోయే నెల రోజుల్లో త్రాగునీళ్లు లేక ప్రజల గొంతులు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు ఎండిపోయి కరువు వస్తున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైన లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిన దగ్గర కాఫర్ డ్యాం నిర్మాణం చేయాలని రాబోయే జూలై మాసం నుంచి గోదావరి నదిలో నీటి ప్రవాహం ఎక్కువ పెరిగే అవకాశం ఉందని అన్నారు. సాగునీళ్లు లేక వేలాది ఎకరాల పొలాలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని ప్రభుత్వం ఎండిన పంటలను వెంటనే సర్వే చేయించి రైతులకు ఎకరాకు 25వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండయ్య, డాక్టర్ అమిత్, వైస్ ఎంపీపీ నాగయ్య, గుంటి శంకర్, మాజీ ఎంపీపీ భాగ్యలత,మాధవ్, కొంకటి శేఖర్, రమేష్, నరేష్, రాజు, మల్లేశం, సృజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించండి

- రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**
రైతాంగ సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎంపీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ఇల్లందకుంట మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందించినట్లు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అరు కాలం కష్టపడి పండించిన పంటలకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడం తో పంటలు ఎండిపోయాయి. ఇటివల కురిసిన అకాల వర్షాంతో పంట నష్టం జరిగిందని పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ. 10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిననాటికి ఇంతవరకు పరిహారం ఆంధలేదని వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని బీజేపి మండల పార్టీ పక్షాన కోరుతున్నామని ఆయన అన్నారు. ఒక్క ఎకరాకు రూ20 నుండి 30 వేలు వరకు పెట్టుబడి ఖరులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ 10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదు కాబట్టి పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేల చెప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ తరపున కోరుచున్నాము అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ రైతు భరోసాకింద రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరాకు రూ 15000 భూమి లేనీ వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వలి రైతులకు రూ. 2 లక్షల ఋణమాఫీ నీ తక్షణమే అమలు చేయాలి ఈపై అంశాలను గౌరవ జిల్లా కలెక్టర్ గౌరవ ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి చేసుకెల్లి తక్షణమే అమలయేలా చూడాలని కష్టాల్లో ఉన్న రైతులను అదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,గురుకుంట్ల సాంబన్న,ఎండీ షఫీ ఖాన్, ఉప్పర రమేశ్, కందాల రాజేందర్,మురహరి శంకర్,మట్ట పవన్ రెడ్డి,కొత్త శ్రీనివాస్,బక్కతట్ల రాజన్న,గుడికందుల రమేశ్,బండి రాజు, అబ్బిడి సురేందర్ రెడ్డి,దుర్గయ్య,సమ్మయ్య,అజయ్,విజయ్, విశ్వేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యల పరిష్కారంకోసం కదిలిన బిజెపి

- కలెక్టర్‌కు వినతి పత్రాల సమర్పణ
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్ ):**
జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పంట చేతికి వచ్చే స్థితిలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారని , ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ కనికరం లేకుండా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ ఏమైంది...? రైతుబంధు రూ 15000 కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. లోగడ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరించిన విధంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పంట నష్టం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ. 10 వేలు అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని, . వెంటనే అప్పటి పరిహారం అందించడానికి చర్యలు తీసుకోని రైతులకు ఉపశమనం కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరాకు రూ. 20 నుండి రూ. 30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ. 10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్ల కోసం తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించాల ని ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలనీ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారనీ, . మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలనీ,. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలనీ కోరారు. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకట్ రెడ్డి ,బత్తుల లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయినీమల్లేశం, రంగు భాస్కర్ చారి, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి , జానపట్ల స్వామి తదితరులుపాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను వెంటనే తీర్చాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్



**జమ్మికుంట ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినప్పటికీ రైతంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే యాసంగి పంటకు మద్దతు రేటుతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి ఎకరాన రూ 15000 ఇవ్వాలని, పంట కొనుగోలు విషయంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఇంకా అనేక రైతాంగ సమస్యల పైన జమ్మికుంట మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శులు పుల్లూరు ఈశ్వర్, రామిడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పైండ్ల మోహన్ రెడ్డి, ఠాగూర్ రాజేష్, పల్లపు రవి, మోడం రాజు, ఇటుకాల స్వరూప, నాయకులు గాజుల తిరుపతి, గణేష్, సదానందం, కట్కూరి ఉమారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కల్పించడం కోసమే కరీంనగర్లో రైతు దీక్ష

- మొదటి నుండి రైతుల కోసం కొట్లాడి రైతులకు అండగా ఉన్న పార్టీ బిజెపి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్ ):**
రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు , మొద్దు నిద్రలో ఉందని , ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి , రైతులకు భరోసా కల్పించడానికి మంగళవారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడుతున్నట్లు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మొదటినుండి రైతుల కొసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజేపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది. బిజెపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హొదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న పంటనష్టం ఇవ్వలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిమ తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు.

## మెజార్టీ పార్లమెంట్ స్థానలే లక్ష్యంగా ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు కృషి చేయాలి

**కరీంనగర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్రంలో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ఎస్ యూఐ కార్యకర్తలు కృషి చేయాలని ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి పల్లె వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లో సంసిద్ధ నిర్వహణ ప్రక్రియ లో భాగంగా సోమవారం రోజున జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కరీంనగర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్ ఎస్ యూ ఐ ముఖ్య కార్యకర్తలు పాల్గొని పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ స్థానాలను గెలిపించుకునే దిశగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పల్లె వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమయాన్ని వృధా చేయకుండా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని, బిజెపి ప్రజా వ్యతిరేక పాలన విధానాన్ని, మతం పేరుతో చేస్తున్న మత రాజకీయాలను తిప్పికొడుతూ అత్యధిక మెజారిటీ సీట్లను సాధించి బిజెపి పార్టీకి తగిన గుణపాఠం తెలియజేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అధిష్టానం మేరకు ఏ అవకాశాన్ని ఇచ్చినా ఎటువంటి బాధ్యతను అప్పగించినా పార్టీ విధేయుడిగా కృషి చేసే విధంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఎంతోమంది యువ కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

## ఓటర్ వినియోగంపై అవగాహనపై ర్యాలీ




**జమ్మికుంట, ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణం లో ఓటర్ వినియో గించడంపై ప్రజలకు అవగాహన ర్యాలీ సోమవారం పాత మున్సిపల్ కార్యాల యం నుండి హైస్కూ ల్ మైదానం వరకు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సార్, డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మల్లీశ్వరిల అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి, సంఘ సభ్యురాలు తమ ఓటు హక్కును విధిగా ఉపయోగించుకోవాలని, సంఘ సభ్యులు మరియు కు టుంబ సభ్యులు తమ యొక్క ఓటును ఓటర్ లిస్టులో సరి చూసుకోవాలని సూచించారు. ఏవైనా తప్పులు ఉన్న, కొత్త ఓటర్ నమోదు ఉన్న ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా తమ ఓటు హక్కును వియోగించుకొనవలెనని తెలిపారు. సంఘ సభ్యులు తమ మీటింగ్ లో ఎజెండా అంశాలలో నమోదు చేసుకోవాలని అయన సూచించారు. అనంతరం ఓటు హక్కు విధిగా ఉపయోగించుకుంటాం, మిగితా వారికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేసారు.

# ఎండు కొబ్బరి తింటే..

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి.



రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది.

కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది.

ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది.

ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.

అవని

## ఈ దుంపతో ఆరోగ్యానికి రక్ష

భూచక్ర గడ్డ మూలం భారతదేశం అయినప్పటికీ, ఈ మొక్క పాకిస్తాన్, సౌదీ అరేబియా, ఆఫ్రికన్ దేశాలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఇది కర్నాటకలోని పశ్చిమ కనుమలతో సహా కేరళ, మహారాష్ట్రలోని కొండలలోని స్క్రబ్ అడవులలో పెరుగుతుంది. మహా కుంభమేళాలో ఈ భూచక్ర దుంపను రామకండ, రామ ఫల పేర్లతో విక్రయిస్తారు. ఈ దుంపకు ఆయుర్వేదంలో ఎంతో ముఖ్యమైనది. ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది.



భూచక్ర గడ్డ ఆకు, పువ్వు, కాండం ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగించబడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గి రక్తం శుద్ధి అవుతుంది. ఈ దుంపలో కాల్షియం, ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఇది కాకుండా ఈ పండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు సందర్భాలలో కూడా తినవచ్చు. బరువు తగ్గడంలో భూచక్ర గడ్డ సహాయపడుతుంది.

ఈ దుంపలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల చాలా సేపు పొట్ట నిండుగా ఉంటుంది. ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. కొవ్వును సులభంగా జీర్ణం చేస్తుంది. త్వరగా బరువును తగ్గిస్తుంది.

భూచక్ర గడ్డ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది విటమిన్ సి అదనపు ప్రయోజనాలను కలిగి ఉంది. అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి పనిచేస్తుంది. ఈ గడ్డ తినడం వల్ల శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది.

అలాగే హిమోగ్లోబిన్‌ని పెంచుతుంది. డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల, ఈ గడ్డ ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు సహాయపడుతుంది. ఇది పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో ఎంతగానో సహకరిస్తుంది. తక్కువ కొలెస్ట్రాల్, సంతృప్త కొవ్వులతో గుండెకు మంచిది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

నినాదం మార్కెట్




## తక్కువ ధర.. అధిక మైలేజీ

### మన దేశంలో బెస్ట్ బైక్స్ ఇవే..

**హీరో స్ప్లెండర్ ప్లస్.. ఇతర మోటార్‌సైకిళ్లు, స్కూటర్‌ల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ స్ప్లెండర్ ఇప్పటి వరకు భారతదేశంలో బెస్ట్ సెల్లర్ ద్విచక్ర వాహనంగా కొనసాగుతోంది. స్ప్లెండర్ సిరీస్ అనేక మోడళ్లను కలిగి ఉంది. వాటిలో అత్యంత ప్రజాదరణ పొందిన వాటిలో స్ప్లెండర్ ప్లస్ ఒకటి. హీరో స్ప్లెండర్ ప్లస్‌లో 97.2 సీసీ ఎయిర్-కూల్డ్, సింగిల్ సిలిండర్ ఇంజన్ 7.91 బిహెచ్‌పి పీక్ పవర్ , 8.05 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది దాదాపు 80 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. దీని ధర రూ. 75,141 నుంచి రూ. 77,986 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది.**

హెూండా ఎస్పీ 125.. ఈ బైక్ ధర రూ. 86,017 నుంచి 90,017 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. ఇది పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ తో వస్తుంది. ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్ ఉంటుంది. ఈ మోటార్‌సైకిల్ ఐదు-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేయబడిన 123.94 సీసీ సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ 10.72 బీహెచ్పీ గరిష్ట శక్తి, 10.9 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను విడుదల చేస్తుంది.

హీరో హెచ్ఎఫ్ డీలక్స్.. ఇది భారతదేశంలోనే కాకుండా విదేశీ మార్కెట్‌లలో కూడా ప్రజాదరణ పొందింది. ఇది తొమ్మిది శాతం ఇంధనాన్ని ఆదా చేస్తుందని చెప్పుకునే %ఐ3ఎ% టెక్నాలజీని పొందుతుంది. దీనిలో 97.2 సీసీ సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్ ఇంజన్ నాలుగు-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి ఉంటుంది. ఈ ఇంజన్ 7.91 బీహెచ్‌పీ పవర్, 8.05 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ధర రూ. 59,998 నుంచి 68,768 (ఎక్స్-షోరూమ్) ఉంటుంది.



హెూండా షైన్ 125.. ఇటీవల కాలంలో ఎక్కువశాతం మంది 100సీసీ కన్నా కూడా 125సీసీ బైక్స్ కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. హెూండా దీనిపై ఫోకస్ పెట్టి 125సీసీ బైక్స్ ను ఎక్కువగా లాంచ్ చేస్తోంది. దీనిలో ప్రధానంగా షైన్ 125కి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. దీని ధర రూ. 79,800 నుంచి 83,800 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. దీనిలో 123.94సీసీ ఇంజన్, 10.59 బీహెచ్పీ గరిష్ట శక్తిని, 11 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

హీరో గ్లామర్.. హీరో గ్లామర్ అనేది హీరో మోటోకార్ప్ నుంచి హెూండా షైన్ 125,హెూండా ఎస్పీ 125 లకు పోటీగా తీసుకొచ్చిన బైక్. దీని ధర రూ.80,908 నుంచి 86,348 (ఎక్స్-షోరూమ్) వరకూ ఉంటుంది . ఈ మోటార్‌సైకిల్ పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, యూఎస్బీ ఛార్జర్, 170 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ను పొందుతుంది. ఈ బైక్ లో 124.7 సీసీ ఇంజిన్ 10.39 బీహెచ్పీ గరిష్ట శక్తి, 10.4ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6.7 సెకన్లలో 0-60 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలుగుతుంది.




## ఇతనికి రూ.30 కోట్ల ఇంక్రిమెంట్..

### రోజువారీ సంపాదన రూ.45 లక్షలు.. వార్షిక ప్యాకేజీ రూ.154 కోట్లు

ఆర్థిక సంవత్సరం ముగిసింది. ఇంక్రిమెంట్ కోసం ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. చాలా కంపెనీలు ఇంక్రిమెంట్ ప్రక్రియను ప్రారంభించాయి. అయితే ఒక ఉద్యోగి ఇంక్రిమెంట్ గురించి చెప్పినప్పుడు మీరు ఆశ్చర్యానికి గురవుతారు.ఒక భారతీయ సీఈవోకి జీతాలు లక్షల్లో కాదు కోట్లలో పెంచింది ఆ కంపెనీ. ఈ జీతం పెంపు ఒకటి, రెండు కోట్లు కాదు దాదాపు రూ.30 కోట్లు. ఇప్పుడు అతని రోజువారీ సంపాదన 45 లక్షల రూపాయలకు పెరిగింది. ఈ భారతీయ %జజూ% అరవింద్ కృష్ణ, IBM కంపెనీ CEO. ఇప్పుడు అతని ప్యాకేజీ 154 కోట్లు అయింది.

#### గతేడాది 135 కోట్ల ప్యాకేజీ

అరవింద్ కృష్ణ అనే భారతీయుడు IBM CEO. కంపెనీ అతనికి రూ.30 కోట్ల జీతం పెంచింది. కృష్ణకు కంపెనీ ఇప్పటికే ఉదారంగా ప్యాకేజీ ఇచ్చింది. కంపెనీ ఇప్పుడు వారికి రోజుకు రూ.45 లక్షలు చెల్లిస్తోంది. అరవింద్ కృష్ణ కేవలం %×దీవీ%లో చేరలేదు. అతను గత 34 సంవత్సరాలుగా IBMలో పనిచేస్తున్నాడు. ఇప్పుడు కంపెనీకి నాయకత్వం వహిస్తున్నాడు. 2020లో సీఈవోగా నియమితులయ్యారు. గతేడాది ఆయన వార్షిక ప్యాకేజీ రూ.135 కోట్లు. ఇప్పుడు అది 30 కోట్లకు పెరిగింది.

#### IBM ప్రపంచ దిగ్గజం

ఐబీఎం ప్రపంచంలోనే అతి పురాతనమైన,అతిపెద్ద సంస్థ. భారతీయ వ్యాపారవేత్త రతన్ టాటా కూడా ఒకప్పుడు ఈ కంపెనీలో పనిచేశారు. ప్రస్తుతం ఐబీఎం మార్కెట్ క్యాప్ రూ.14.57 లక్షల కోట్లుగా ఉంది. అరవింద్ 1990లో కంపెనీలో చేరారు. కంపెనీ సీఈవో కాకముందు కంపెనీలో పలు పదవులు నిర్వహించారు.

#### కార్పొరేట్ డీల్స్‌లో ముఖ్యమైన పాత్ర

IBM కోసం కార్పొరేట్ డీల్స్‌లో అరవింద్ కృష్ణ ముఖ్యమైన పాత్ర పోషించారు. అతని నాయకత్వంలో రెడ్ హ్యాట్ కంపెనీని కొనుగోలు చేశారు. ఇది 34 బిలియన్ డాలర్ల వ్యాపారం. అరవింద్ కృష్ణ ఆంధ్రప్రదేశ్ లో జన్మించాడు. అతని తండ్రి ఇండియన్ ఆర్మీలో అధికారి. తమిళనాడులో పాఠశాల విద్యను అభ్యసించాడు. ఐఐటీ కాన్పూర్ నుంచి ఇంజినీరింగ్ పట్టభద్రుడయ్యాడు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ చేసేందుకు అమెరికా వెళ్లారు. ఆ తర్వాత అతని జీవితం మారిపోయింది.

## ఉగాది పురస్కారాలలో బహుమతులు పొందిన జమ్మికుంట చిన్నారులు



**జమ్మికుంట, ఏప్రిల్ ఒకటి( నినాదం న్యూస్):**
ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాజేశ్వర స్వామికి సంగీత నృత్య నీరాజనం కార్యక్రమంలో జమ్మికుంట పట్టణానికి చెందిన చిన్నారులు అద్భుత కళా ప్రదర్శన చేసి పలువురని అలరించారని డాన్స్ మాస్టర్ బాదేల స్వప్న లత తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి 31 తేదీ వరకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో తమ నృత్య ప్రదర్శన ద్వారా ఎంతో మంది వీక్షకులను ఆకట్టుకున్నారని ముగింపు కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు మ్యాకం సరాయు,రూపిని బాదేల అశ్విని, రుద్ర శ్రీ పాల్గొని అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించి బహుమతులు గెలిపొందరని డాన్స్ మాస్టర్ బాదేల స్వప్న లత తెలిపారు.. బహుమతులు సాధించిన మ్యాకం సరియు బాదెల అశ్విని, రూపిని, రుద్ర సాయి ని జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖులు చిన్నారులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 01(నినాదం న్యూస్):**
వైభవంగా ఎలిగేడు మండలం లాలపల్లి శ్రీ మల్లి కార్జున స్వామిఆలయధ్వజస్తంభ ప్రతిష్ట మహో త్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు సో మవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లా లపల్లి గ్రామంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్స వం అంగరంగ వైభవంగా వేద పండితులు మం త్రోత్సవాలు నిర్వహించి ప్రతిష్టించారు. అదే విధంగా కోరిన కోరికలు తీర్చే లాలపల్లి శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయ ధ్వజస్తంభన నిర్మాణం కి అనేక మంది దాతలు ముందుకు వచ్చి సహా యం చేయడం వల్ల పునర్నిర్మాణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చై ర్మన్ కొప్పర రాజేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, రెడ్డి సంఘం చైర్మన్ బద్దం మల్లారెడ్డి మాజీ సర్పంచులు సింగిరెడ్డి ఎల్లవ్వ,చిగుర్లల త,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, రా ఘవరెడ్డి, రాములు,ఏలేటి డిలేశ్వర్ రెడ్డి, మల్లా రెడ్డి,హనుమంతురెడ్డి,కిషన్ రెడ్డి,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ పెంచాలని వినతి



**సిటీ బ్యూరో ఏప్రిల్ 01 (నినాదం న్యూస్) :**
కెనరా బ్యాంక్ నారాయణగూడ సర్కిల్ కార్యాలయంలో తమ కమిషన్ పెంచాలని అప్రైజర్లు సోమవారం సంస్థ బాధ్యుల్ని కలిసారు.డిజియం సునీల్ కుమార్, ఆర్ఓ రంగారెడ్డి సీనియర్ మేనేజర్లు వినోద్ కుమార్ ,సుబ్బారావు లను కలిసి వినతి పత్రం అందజేసారు. వారిలో అప్రైజర్లు దారోజు అశోక్ చారి, కొండోజు కాసోజు రమేష్,రాఘవాచారి, ఆదిమూలం రఘు, తదితరులు ఉన్నారు.

## తరుగు పేరుతో ధాన్యంలో కోత విధిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 01 (నినాదం న్యూస్ ):**
కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అక్రమాలకు తావు లేదని, తరుగు పేరుతో నిర్వాహకులు, మిల్లర్లు రైతుల ధాన్యంలో కోత విధిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతులు, సాగు విస్తీర్ణం పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలన్నారు. రైస్ మిల్లర్లు తరుగు పేరిట ధాన్యం కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామన్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు వాటిని తనిఖీ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గన్నీసంచుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రీషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేశామని తయారు చేశామని, ఏమైనా సమస్యలు తలెత్తితే ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలి!

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే!



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి
( నినాదం న్యూస్ )
పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం రోజున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్నగర్ పట్టణంలోని వివేకానంద డిగ్రీ కాలేజీలో ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమ%శీ%లో ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హాజరై ప్రసంగించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు ఎన్నికల రోజున విధుల నిర్వహణ పట్ల సలహా లు,సూచనలు చేశారు. పోలింగ్ అధికారి డైరీ,17 సి పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.పోలింగ్ రోజున అవసరమైన, సరైన సమాచారాన్ని కవర్లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని, వి.వి ప్యాట్లలో స్లిప్ లను ప్రత్యేక కవర్లో ఉంచాలని తెలియజేశారు. ఈ.వీ.ఎం, వీవి ప్యాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ అధికారులు కంగారు పడకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ అధికారులు ముందుగానే అన్ని విషయాలు తెలుసుకొని ఉంటే విధులు సక్రమంగా నిర్వహించ వచ్చునని అన్నారు. పోలింగ్ సెంటర్ కు పోలింగ్ అధికారి ముఖ్యుడని, పోలింగ్కు ముందు రోజు పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. పోలింగ్ అధికారులు సహాయ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కొరకు ఫామ్ 12 ను తప్పనిసరిగా నింపి,పూర్తి చేసి సమర్పించాలని అన్నారు. పిఓలకు ఏపీవో లకు మూడుసార్లు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఎన్నికల రోజు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా మీ వంతు విధులు సక్రమంగా నిర్వహిస్తూ, ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. బూత్ ఏజెంట్ల సమక్షంలో ఈవీఎం ప్యాట్లపై సిలువేయాలన్నారు. అలాగే వేసవి కాలం దృష్ట్యా అండర్ తీవ్రత పోలింగ్ సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులకు తావివ్వకుండా తాగునీరు ఫ్యాన్లు, షామియానాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. అలాగే ఎన్నికల విధులు నిర్వహించే, అధికారులు సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వారికి అందుబాటులో ఒక పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్నగర్ ఆర్డీవో కదం సురేష్, పిఓలు,ఏపీవోలు తహసిల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):**
ధాన్యం కొనుగోలు చేసే దళారులను నమ్మి మో సపోవద్దు అని అదనపు కలెక్టర్ జీ వి శ్యాం ప్రసా ద్ లాల్ రైతులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం పిఎసిఎస్ సుల్తానాబాద్ ఆధ్వర్యం లో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా స హకార అధికారి శ్రీ మాల తో కలిసి ప్రారంభించా రు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందు కు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వ్యవసాయ మా ర్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ప్రారంభించామని అన్నారు.అలాగే యా సంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని,ప్రతి ధాన్యం కొనుగో లు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు,తేమ శాతం మీటర్లు,టార్పాలిన్లు,డిజిటల్ వెయింగ్ యంత్రాలుసిద్ధంచేశామని,వేసవి దృష్ట్యా కొను గోలు కేంద్రం వద్ద త్రాగునీరు ఏర్పాట్లు చేస్తున్నా మని అన్నారు.రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జ రిగే విధంగా ఏర్పాట్లు చేశామని,రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కోరా రు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మధుసూ దన్ రెడ్డి, డి సి ఓ శ్రీ మాల,డిఎం సివిల్ సప్లై శ్రీ కాంత్ రెడ్డి, మానిటింగ్ అధికారి సురేందర్ రెడ్డి, మా ర్కెట్ కమిటీ సెక్రటరీ హామీద్, సీ ఈ వో బూ రుగు సంతోష్,తో పాటు హమాలి కార్మికులు, రై తులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన లక్ష్మీదేవర ఉత్సవాలు



**గోదావరిఖని ఏప్రిల్ 01 (నినాదం న్యూస్ ):**
ప్రతి సంవత్సరం ఉగాదికి తొమ్మిది రోజుల ముందుగా ప్రారంభమయ్యే లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం పెద్దంపేట గ్రామంలో ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ కమిటీ సభ్యులకు కండువాలను పంపిణీ చేసినా అనంతరం మాట్లాడుతూ ఆదివాసి నాయక్ పోడ్ గిరిజన తెగలకు సంబంధించిన అడవి బిడ్డలు ప్రతి సంవత్సరం శ్రీకృష్ణుడు మరియు లక్ష్మీ దేవర తో పాటు పంచ పాండవుల ను దేవుళ్ళుగా భావిస్తూ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందని మా గ్రామంలో కూడా ప్రతి ఏడు ఇదేవిధంగా మా గ్రామ బిడ్డలు మన్నే సోదరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు సంతోషంగా ఉందని వీరిని ప్రోత్సహించడం కోసం గతంలో డబ్బులు గజ్జెలు ఇవ్వడం జరిగిందని ఈ సంవత్సరం ప్రోత్సాహకంగా కండువాలిస్తూ రాబోయే రోజుల్లో కూడా అమ్మవారి ఆలయ అభివృద్ధితో పాటు మన్నె వారి తెగకు సంబంధించిన ప్రతి బిడ్డకు అభివృద్ధి దిశగా పనిచేయడం కోసం ఏ అవసరం ఉన్న మేము అండగా ఉంటామని హామీ ఇస్తూ ఈ లక్ష్మీదేవి యొక్క చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది పాండవులు వనవాసం చేస్తున్న సందర్భంలో సోదరులకు అండగా నిలవడం కోసం వచ్చిన లక్ష్మీ అమ్మవారు వారి చేతనే వధించబడ్డ సందర్భంలో శ్రీకృష్ణుడు మళ్ళీ గుర్రం తలను అమ్మవారికి పెట్టి జీవం పోసినట్టుగా ఇతిహాసాలు చరిత్ర తెలియజేస్తున్న సందర్భంలో ఆడబిడ్డలకు అన్నదమ్ములకు ఉండావలసిన సంబంధాన్ని కుటుంబ నేపథ్యాన్ని ఐక్యతను చెప్పే ఈ సాంప్రదాయాన్ని రాబోయే రోజుల్లో కూడా ముందుకు పోవాల్సిన తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమార్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఆదివాసి గిరిజన నాయకులు ఊరేటి మహేష్ అదేవిధంగా వారి కమిటీ అధ్యక్షులు తాళ్ళ బుజ్జన్న,ఎలిగేటీ సతీష్,మానిక మల్లేష్,గంట రమేష్,ఉరేటి రమేష్,అగ్గిల మల్లేష్,పటాని మహేష్,బోయిని శ్రీనివాస్,బొట్లకుంట లక్ష్మణ్,మేడే లక్ష్మణ్,గంట మధుకర్,మడి సుధాకర్,గుండా చిన్నయ్య,తిరుపతమ్మ,పోలుక పద్మ,పోలుక కల్పన,ఊరేటి సుమలత,అగ్గిలా రాజేశ్వరి రాజమ్మ,ఎలిగేటి భీమరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ కళామంచ్ సింగిడి 2024 పోస్టర్ ఆవిష్కరణ

- సింగిడి 2024 జయప్రదం చేద్దాం
- ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అజయ్



**పెద్దపల్లి, ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 కి సంబంధించిన పోస్టర్స్ ని విభాగ కన్వీనర్ అజయ్ ఆధ్వర్యంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళ నైపుణ్యాన్ని బయటికి తీసి వారి ప్రతిభను బయట ప్రపంచానికి తెలియజేసేందుకు సింగిడి అనేది మంచి వేదిక అని పేర్కొన్నారు. ఏబీవీపీ అంటే కేవలం ధర్నాలు రాస్తారోకోలే కాకుండ విద్యారంగ సమస్యల పైన నిత్యం పోరాడుతు విద్యార్థులను చైతన్య పరుస్తూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులలో ఉన్న కళ నైపుణ్యాలను కూడా వెలుగులలోకి తీసుకొని రావాలి అని ఉద్దేశం తో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రీయ కలమంచ్, సింగిడి పెరు తో ప్రతీ సంవత్సరం ఎంతో మంది విద్యార్థి కళాకారులను వెలుగులోకి తీసుకొని రావడం జరుగుతుంది అన్నారు. సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20,21 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళ నైపుణ్యాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి 2024 పేరుతో విద్యార్థుల ముందుకు తీసుక రావడం జరుగుతుంది అన్నారు. విద్యార్థి కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజా శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ నాయకులు వేణు, విష్ణు, నరేందర్, సందీప్, సాయి తేజ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చండి



**పెద్దపల్లి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని మార్చాలి అంటూ యూత్ కాంగ్రెస్ జాతీయ మాజీ కార్యదర్శి టీపీసీసీ శిక్షణ కమిటీ సభ్యుడు ఊట్ల వరప్రసాద్ పెద్దపల్లి పట్టణానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందించారు. గత పదేళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా వ్యయ ప్రయాసలకు ఓర్చి పార్టీని ముందుండి పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి అవకాశం కల్పించాలని అన్నారు. పార్లమెంట్ పరిధిలో అత్యధిక జనాభా గల మాదిగ సామాజిక వర్గం నుండి ఎవరికైనా సరే అవకాశం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. పెద్దపల్లి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్ ఠాగూర్ రామగుండం శాసనసభ్యులు, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు లకు కూడా వినతి పత్రం అందించి తమ న్యాయమైన డిమాండ్ ను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి అభ్యర్థి మార్పు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయి!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ఆసిఫాబాద్ మండలం పర్సనంబలా గ్రామంలో బాల్యం వివాహం జరుగుతున్న విషయం మందస్తు సమాచారం మేరకు సోమవారం రోజున జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. కుల పెద్దలకు,కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాల్య వివాహల వలన ఆరోగ్యపరమైన, చట్టపరమైన ఇబ్బందులను వారికి వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాన్ని జరిపించాలని, లిఖితపూర్వక హామీని కుటుంబ సభ్యుల నుంచి తీసుకున్నారు. జిల్లాలో బాల్య వివాహలను నిరోధించడానికి గ్రామాలలో బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే, 1098లేదా ఈ.ఆర్. ఎస్.ఎస్ 112 కు(టోల్ ఫ్రీ) సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి విషయం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. బాల్య వివాహల నిర్మూలనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాల్యవివాహాలు జరిపితే ఇరు కుటుంబాల పైన, పెళ్లి జరిపించిన పూజారుల పైన కేసులు నమోదు చేసి చట్టారీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని పెళ్లి జరిపించే పూజారులు, ముందుగా అమ్మాయి,అబ్బాయి వయస్సులను ధ్రువీకరించుకొని ముహూర్తాలు పెట్టాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలరక్ష భవన్ సిబ్బంది చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, రవళి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి! సీతక్క!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున, ఓయు జెఎసి నాయకుడు అనిల్ గృహంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క( ధనసరి అనసూయ) విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మసాజ్ చరణ్, నారాయణగుర్నులే, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన మంచిర్యాల ఎమ్మెల్యే

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 1(నినాదం న్యూస్):**



హాజీపూర్ మండలం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పడ్తనపల్లి గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులను మంచిర్యాల నియోజ కవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు సోమవారం సంబంధిత అధికారులు,నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం ఉండకూడదని,అదేవిధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే కాలంలో నియోజక వర్గాన్ని అన్నివిధాల అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు.లక్సెటిపేట మున్సిపాలిటీ పరిధిలో 5కోట్ల80లక్షల రూపా యల నిధులతో నూతనంగా నిర్మించనున్న పాఠశాల,కళాశాల పను లను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# కుంభకర్ణ నిద్ర నుండి లేచిన మాజీ సీఎం కేసీఆర్

## ప్రజలను మోసం చేయడానికి మళ్లీ వస్తున్న పిట్టల దొర కెసిఆర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచిండు, ప్రజలను మోసం చేయడానికే ఆదివారం దేవరుప్పుల కి వచ్చాడు, రైతు బంధు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేశారు. గత 6 నెలల నుంచి కుంభ కర్ణుని లాగా ఫామ్ హౌస్ లో నిద్రపోయి తనకు లభించిన అత్యున్నతమైన రాజ్యాంగ పదవిని అవమానించి, ఫా%శీ% హౌస్ కే పరిమితమై పరిపాలన మరిచిన వ్యక్తి మీరు కదా..? పంటలు ఎండటానికి కారణం మీ పాపాలు కదా..? ముందు చూపు లేకుండా, కనీసం పరిజ్ఞానం లేకుండా, ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి, రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలకు నీరు అందకుండా చేసినది మీరు కదా కారకులు...? సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతులు రైతుల సమస్యలు, రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించారా..? గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మీ పాలనపై, మీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకి ప్రజాస్వామ్య భద్రంగా తీర్పు ఇవ్వగా, దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీడుస్తానని పేర్కొనడం ఎంతవరకు సమంజసం..? గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78% పంటలు, 22% మాత్రమే కాల్వ, ప్రాజెక్టుల ద్వారా పంటలు పండిస్తారు మీ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఇక్కడ ఎక్కడ ఆగిపోయాయి...? ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను పార్టీ మారడం దొర అహంకారంతో గుంట నక్కలు చిత్రీకరించడం నీ అవివేకానికి నిదర్శనం కాదా ...? రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా విమర్శించడం సమంజస మేనా...? గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి, ప్రలోభాలకు గురి చేసి వారిని మీ పార్టీలో చేర్చుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాల గురించి మాట్లాడడం సరియైన నీ విజ్ఞతకు వదిలేస్తున్నాము. కెసిఆర్ నీకు మతి భ్రమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద, మా నాయకుల మీద కోస్తున్నావు, ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు నీ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారు.అధికారం పోయేసరికి బాధలో భవిష్యత్తులో కటకటాలే కలిసి వస్తుందని భయంలో, యాత్రలు అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజల ముందుకు వస్తున్నారని, ఇది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, మీకు రాబోయే రోజుల్లో వారు బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాను. నేషనల్ క్రైమ్ రికార్డ్ ప్రకారం 2014 నుంచి 2022 వరకు 6,130 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.ఖబర్దార్ మాజీ సి ఎం కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులారా కాంగ్రెస్ పార్టీ మీద బదనాం చేయాలని చూస్తే తోడుకలు తీస్తామని హెచ్చరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మారేన్ని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరెడ్డి, బొంపెల్లి దేవేందర్ రావు,ఎల్ డి ఎం కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, టీపీసిసి మాజీ జనరల్ సెక్రటరీ మార్నెని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కందుకూరి పూర్ణచందర్, కృష్ణరెడ్డి, రతన్ రావు, పోలపల్లి బుచ్చిరెడ్డి, కీమానాయక్, వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

### నీటి వ్యాపారాన్ని అరికట్టి
## భూగర్భ జలాలు పరిరక్షించండి

రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసిన
మహదేవపురం సంక్షేమ సంఘం నేతలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1(నినాదం న్యూస్)**ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమం లో భూగర్భ జలాలు అడుగంటిపయి నీటి సమస్య తీవ్రతరమవుతుంది. ఈ క్రమంలో గృహ అవసరాల కోసం వేయించుకున్న బోర్ల నుండి వచ్చే నీటిని కొందరు స్వార్థపరులు అక్రమంగా నీటిని టాంకర్లకు అమ్ముకొని సొమ్ము చేసు కుంటున్నారని దీనితో సమీపంలో ఉన్న బోర్లలో నీటి లభ్యత తగ్గి తీవ్ర నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని గాజులరామారం డివిజన్ మహదేవపురముకు చెందిన కాలనీవాసులు సోమవారం కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నీటి వ్యాపారం అరికట్టి భూగర్భ జలాలు పెంపొందే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. నీటి నిలువలు భూగర్భంలో కనిష్ట స్థాయికి పడిపోతుండడంతో ఉన్న నీటి నిల్వలను పొదుపుగా వాడుకుంటేనే వేసవిలో నీటి ఎద్దడి నివారించవచ్చని ఈ సందర్భంగా మహదేవపురం కాలనీవాసులు అధికారులకు వివరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శుద్ధ జలాల కేంద్రాలను మూసి వేయించి నీటి అక్రమ వ్యాపారాన్ని వెంటనే అరికట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, సత్యనారాయణమూర్తి, సునీల్, వెంక రెడ్డి, మహిపాల్, సర్వేశ్వర్ రెడ్డి, నాగసాయి, దయాకర్, సురేష్ రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (నినాదం న్యూస్):** అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.మంత్రి సురేఖ మనవడు శ్రీయాన్ష్ మురళీ కృష్ణ పటేల్, కుటుంబ సభ్యులకు అర్చకులు వేదాశీర్వాచనం అందించి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు.తన మనవడు శ్రీయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ పేరు మీద రాజరాజేశ్వర స్వామికి మంత్రి సురేఖ కోడె మొక్కును చెల్లించారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.అనంతరం మంత్రి సురేఖ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల పరిసరాల్లో తిరుగుతూ భక్తుల సౌకర్యార్థం అందిస్తున్న సేవలను, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.కె.పి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రతి రైతు దాన్ని కొనుగోలు కేంద్రాలకు రావాలి



**సత్తుపల్లి, ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** ఇందిరా క్రాంతి పథకం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారి అధ్వర్యంలో జిల్లాలో 153 ధాన్యం కోనుగోలు కేంద్రాలను సోమవారం నుండి ప్రారంబించడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని గంగారం గ్రామం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, తల్లాడ గ్రామం లోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ధాన్యం కోనుగోలు కేంద్రములను జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరు సంబంధిత ధాన్యం కోనుగోలు కేంద్రాల వద్దకు పండించిన వరి ధాన్యన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని.. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బేతుపల్లి-గంగారం సంఘ పరిదిలోని గంగారం, బేతుపల్లి, నారాయణపురం గ్రామాలలో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంబించారు. గంగారం ధాన్యం సేకరణ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మురళీధరరావు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్ అధికారిణి శ్రీలత చే ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటి తాహసిల్దార్ సత్యనారాయణ, సహకారం శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆసిఫ్ అన్వర్, వ్యవసాయ విస్తరణ అధికారిణి ఆశా జ్యోతి, సంఘ సెక్రటరీ వీరాస్వామి, ఇన్-ఛార్జ్ లు వెంకటేశ్వరావు, వెంకట రామిరెడ్డి సంఘ పరిదిలోని రైతులు పాల్గొన్నారు.


## కెరీర్‌లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా

**ఉన్నత స్థాయికి రావాలని కలలు కన్నా - విజయ్ దేవరకొండ ఇంటర్వ్యూలో చిరంజీవి**



తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ వేడుకలు హైదరాబాద్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి నటుడు విజయ్ దేవరకొండ గెస్టులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ చిరంజీవిని ఇంటర్వ్యూ చేశారు. కెరీర్‌లో ఆయన ఎదుర్కొన్న విమర్శలు, కుటుంబం గురించి పలు ప్రశ్నలు అడిగారు. దీనికి చిరు ఆసక్తికర జవాబిచ్చారు. కెరీర్ పరంగా ఈ స్థాయికి రావాలని ఎన్నో కలలు కన్నా. అయితే ఇప్పుడు నేను అనుభవిస్తున స్టార్‌డమ్ ఒక్కరోజులో మొదలైంది కాదు, ఒక్క రోజులో వచ్చింది కాదు. స్కూల్, కాలేజీ రోజుల్లో నాటకాలు వేసేవాడిని. అప్పట్లో బెస్ట్ యాక్టర్‌గా అవార్డు అందుకున్న రోజులున్నాయి. తోటి విద్యార్థులు నాపై ప్రశంసలు కురిపించేవారు. వారి మాటలు విని నేనెంతో గర్వపడేవాడిని. నటుడిగా మారాలనే బీజం అప్పుడే పడింది. సెలబ్రిటీ అయితే అందరూ మనల్నే చూస్తారని అర్థమైంది. దాని కోసం వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు అడుగులు వేశా. నా ఎదుగుదల వెనుక కష్టంతో పాటు జయాపజయాలు, విమర్శలు ఇలా చాలానే ఉన్నాయి. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ హోదాలో ఉన్నా. కెరీర్‌లో తొలి అడుగులు వేసే సమయంలో.. మనం రాణించగలమా? లేదా అని బిక్కుబిక్కుమని ఉంటాం. అలాంటి సమయంలో సానుకూల వాతావరణం ఉన్న చోటే ఉండాలి. నేను అప్పటికి సినిమాల్లోకి రాలేదు. మద్రాస్‌లో ఉన్నప్పుడు స్నేహితుడితో కలిసి పాండిబజార్ వెళ్లా. అక్కడి వాళ్లు నన్ను చూసి.. ఏంటి సినిమాల్లో చేయడానికి వచ్చావా? హీరో అవుతావా?అని హేళన చేశారు. వాళ్ల మాటలు విని ఎంతో బాధపడ్డా. ఆ సంఘటన తర్వాత నేను మళ్లీ అక్కడికి వెళ్లలేదు. నెగెటివిటీ ఉన్న చోటికి వెళ్తే మనం మరింత కుంగుబాటుకు గురి అవుతాం. నా కుటుంబానికి నాన్నే ఫ్యామిలీస్టార్. ఒక కుటుంబాన్ని ఎలా చూసుకోవాలనే దాన్ని ఆయన నుంచే నేర్చుకున్నా. మా అమ్మకు ఐదుగురు చెల్లెళ్లు. మా తాతయ్య చనిపోయాక.. నాన్నే వారి బాధ్యత తీసుకుని వచ్చిన జీతంలోనే వారికి పెళ్లిళ్లు చేశారు. మా కుటుంబంలో ఎవరు ఎంత ఎత్తుకు ఎదిగినా.. పలు సందర్భాల్లో అందరూ ఒకచోట కలిసేలా నేనూ సురేఖ ఎ÷-లాన్ చేస్తుంటాం. అలా కలవడం వల్ల మనలో ఉండే చిన్న చిన్న మనస్పర్థలు తొలిగిపోతాయని మా నమ్మకం. నేను మనసుకి ఆహ్లాదానిచ్చే చిత్రాలు చూస్తుంటా. చెబితే నవ్వుతారు కానీ.. నాకు 'మిక్కీ హౌస్' కామిక్ చిత్రాలు చూస్తా. జాకీ చాన్ చిత్రాలను ఎక్కువగా చూస్తాను. ÷ూ ఇంట్లో వాళ్లు గదుల్లో లైట్స్ అన్ని ఆన్ చేసి వెళ్లిపోతుంటారు. నేనే వాటిని ఆఫ్ చేస్తుంటా. వేడి నీళ్ల కోసం గిజర్ ఆన్ మర్చిపోతారు. వీటన్నింటికి సంబంధించి నా ఫోన్‌లో యాప్ పెట్టుకున్నా. చరణ్ ఉదయాన్నే బ్యాంకాక్ వెళ్లాడు. తన ఫ్లోర్‌లో లైట్స్ అన్ని వేసి వెళ్లిపోయాడు. వాటన్నింటినీ నేను వెళ్లి ఆఫ్ చేశా. షాంపూ అయిపోతే ఆ బాటిల్‌లో నీళ్లు పోసి వాడుతుంటా. సోప్ చివరకు వచ్చాక.. చిన్న చిన్న ముక్కలన్నింటినీ ఒకటిగా చేసి వాడుతుంటా. దీన్నే మధ్యతరగతి మెంటాలిటీ అంటారు. మనిషికి పొదుపు చేయడం చాలా అవసరంఅంటే సరదాగా చెప్పేశారు.

## కలెక్షన్లలో దూసుకుపోతున్న టిల్లుస్క్వేర్



టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన ప్రాజెక్ట్ డీజే టిల్లు సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు స్క్వేర్ ఇటీవలే దిడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళు ుంది.నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మార్చి 29న విడుదలై ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.68.1 కోట్లు వసూళ్లు రాబట్టి.. రూ.50 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా వెళ్తుంది. మూడు రోజుల థియాట్రికల్ జర్నీలో కలెక్షన్ల విషయంలో నైజాం ఏరియా కీలక పాత్ర పోషించిందనే ట్రేడ్ విశ్లేషకుల అంచనా. ఆదివారం ఒక్కరోజే టిల్లు 2 నైజా ఏరియాలో రూ.3.30 కోట్లు రాబట్టింది. నైజాంలో మూవీ మొత్తం వసూళ్లు రూ.10.50 కోట్లు.. ఓ వైపు ఐపీఎల్ మేనియా కొనసాగుతున్నా ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.10 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి తన స్టామినా ఏంటో మరోసారి రుజువు చేస్తున్నాడు సిద్దు జొన్నలగడ్డ. టిల్లుకు మాస్ ఆడియెన్స్ ఏ రేంజ్‌లో కనెక్ట్ అయ్యారో తాజా వసూళ్లు చెప్పకనే చెబుతున్నాయి. ఈ మేనియా ఇలాగే కొనసాగితే టిల్లు 2 అతి త్వరలోనే రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరవడం పక్కా అని అర్థమవుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మించిన ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటించారు. లకైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులం తా స్టన్ అవడం గ్యారంటీ అని సిద్దు ముందుగా చెప్పినట్టుగానే ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.

## కిందికి లాగాలని ప్రయత్నించేవారూ ఉన్నారు



బాలీవుడ్‌లో ముక్కుసూటిగా మాట్లాడే నటీమణుల్లో రవీనా టాండన్ ఒకరు. తను అగ్ర నటిగా ఉన్ననాటి సమయం.. అప్పటి రాజకీయాలు.. బాలీవుడ్ సంప్రదాయాలు.. ఇలా పలు విషయాలపై తాజాగా ఓ ఛానెల్లో మాట్లాడారు. '90లలో నటీనటుల మధ్య పోటీ తీవ్రంగా ఉండేది. సెట్లో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేది. హీరోహీరోయిన్ల నటన, అ్గ÷ర్లు, వివాదాల గురించి చెప్పుకుంటూ ఒకర్నొకరు ఆట పట్టించుకునేవారు. అంతవరకైతే ఫర్వాలేదు. కొన్నిసార్లు ఇది శృతి మించి పోయేది. తమ కెరీర్ పట్ల అభద్రతా భావంతో ఉండేవాళ్లు, ఇతరుల విజయాన్ని ఓర్వలేకపోయేవాళ్లు కొందరు ఇతరుల్ని కిందికి లాగాలని ప్రయత్నించేవాళ్లు. దానికోసం వాళ్ల బాయ్‌ఫ్రెండ్ లేదా గర్ల్‌ఫ్రెండ్‌ని ప్రయోగించేవాళ్లు. పరిశ్రమలో పోటీ ఉండటం సహజమే కానీ ఇదేం పద్ధతి? గాసిప్స్, అనవసర రాజకీయాలతో పాపులర్ కావాలనుకోవడం ఏంటి? కొన్నిసార్లు ఇలాంటి పరిస్థితి నేనూ ఎదుర్కొన్నా. అయితే నాకు తెలిసి ఉద్దేశపూర్వకంగా ఎవరితో ఇలా ప్రవర్తించలేదు. ఎవరి మనసూ గాయపరచలేదు. ఎవరినీ సినిమాలోంచి తీసేయించాలని ప్రయత్నించలేదు. నాకు తెలియకుండా అలా జరిగితే క్షమాపణ చెప్పడానికి ఇప్పటికీ సిద్ధమే' అని చెప్పుకొచ్చారు.

సినిమా నినాదం


## సల్లూభాయ్-మురుగదాస్ కాంబో

*విలన్‌గా విద్యుత్ జమ్వాల్*



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటా డు ఏఆర్ మురుగదాస్ ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుం దంటే అంచనాలు భారీగానే ఉంటాయి. ఈ స్టార్ డైరెక్టర్ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమా పూర్తి చేసే కంటే ముందు మురుగదాస్ శివకార్తికేయన్‌తో చేస్తున్న ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా టైటిల్ ఫిక్స్ కానీ సల్లూభాయ్-మురుగదాస్ కాంబో సినిమాపై ఆసక్తిక రవార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ విద్యు త్ జమ్వాల్ విలన్‌గా కనిపించబోతున్నాడట. ఒకవేళ ఈ వార్త నిజమైతే మురు గదాస్-విద్యుత్‌జమ్వాల్ కాంబోలో 12 ఏండ్ల గ్యాప్ తర్వాత రాబోతున్న రెండో సినిమా కానుంది. మరి మురుగదాస్-విద్యుత్ జమ్వాల్ కలయికలో రాబోతున్న సినిమా గురించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. శాండల్ వుడ్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో ఫే మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీలక్ష్మి మూవీస్ పై ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కోలీవుడ్ స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. గతేడాది టైగర్ 3 సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సల్లూభాయ్.

## ప్రైవేట్ ఫంక్షన్‌లో స్టెప్పులేసిన రాజమౌళి



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు సినిమాను పాన్ ఇండియా లెవెల్‌కు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుంది. అయితే, జక్కన్నలో మరో టాలెంట్ ఉందని ఇప్పుడే తెలిసింది. ఇటీవలే జరిగిన ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌లో స్టెప్పులేసి అందరినీ ఆశ్చర్యపరిచారు అది కూడా తన భార్య రమా రాజమౌళితో కలిసి స్టేజ్‌పై సందడి చేశారు. 'ప్రేమికుడు' సినిమాలోని ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన 'అందమైన ప్రేమరాణి..' అంటూ సాగే హిట్ పాటకు అదిరేలా స్టెప్పులేసి అందరినీ ఆకట్టుకన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ డ్యాన్స్ వీడియో సినీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. జక్కన్న డ్యాన్స్ వీడియో చూసిన నెటిజన్లు, సినీ ప్రియులు 'మీలో ఈ టాలెంట్ కూడా ఉందా..?' అంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇండస్ట్రీలో ఓటమి ఎరుగని దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి హిట్ సినిమాల తరువాత మహేశ్‌తో ఎంబి29 తో బిజీగా మారాడు. టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను పూర్తిచేసుకుంటోంది. రాజమౌళి ప్రతి సినిమాకు తన భార్య రమానే కాస్ట్యూమ్ డిజైనర్ అన్న విషయం తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741